వ॥ ఈవిధంబున భద్రగిరీశుని ధ్యానించుచుండ నా గాధలు నివారణంబగుచుండ రాజభటులు రాజాజ్ఞాక్రమంబునమఱికొన్ని దినం బులకు ఖడ్గంబులపై నడిపింపనుద్యమించిన నీశ్రమంబు నివారించుటకు శ్రీరాములకంటె నన్యులు లేరని స్తుతిచేయుచున్నాఁడు.

చ। పరులకుజేవికియ్యకయె పంకజలోచన నీకుహస్తముల్‌।
గరిమనుమీగనుంచికృపగాచినరీతిని నాశిరంబున।

న్నిరవుగహ స్తముల్ని లిపియింపుగదండనసేయ కేలుకో।
నరసఖవాసుదేవ సురనాయక మాధవ జానకీపతీ॥

పున్నాగవరాళిరాగము - ఆదితాళము.

రామప్రభోనీదయా, నామీదనురాదేమయా శ్రీరామ॥ పామరుడనుజడుడను తామసుడను - నేనుమర్జితంబగు నరపశువను - నీమహత్త్వమెన్న నెంతవాడను - రామరామయనిదలఁచ నిరంజన॥రామ॥ పగలవేడనంటినినీ-పదయుగములే నమ్మియుంటివి - నన్నరమరసేయ వద్దంటిని శ్రీహరిహరియని వేడుకొంటిని - మొఱలిడినంతనె కరివరునేలినదారవనినమ్మితి - నిరసించతగదుర-మందరగిరిధర త్రిభువన సుందర-ఇందిరాసుందరీమనోహర॥ రామ॥ ఏలనాపై కోపము మున్నెఱిచేసితినోపాపముసీలవర్ణనీరూపము-నిరతముకన్నులజూపుము - మేలొనరించెడి శ్రీలోలుడవని చాలనమ్మియుంటి జాలముసేయక యేలుకొనుము. గానలోలసురరిపుజాలకాలకమలనాలవాలహరి॥ రామ॥ ఈసమయమున నుగావర - జగదీశజనకసుతావర-చేసితియఘములనుగావర - నేను - జేసెదను నీసేవర - ఆసించిన శ్రీరామదాస నియికను - మోసము చేసిన దోషంబెవరిదో - వాసవార్చితాంఘ్రిజలజయుగకైలాసవాసభవ్యశైలగిరిహరి రామప్రభో నీదయా॥

వ. మఱియు నేమనికొనియాడుచున్నారు.

ఉ॥ నాటకనేసితత్తనయుదర్ప మణంచియువాలిద్రుంచియు।
న్నీటుగరావణాదులను నేపణగించిననీదుశక్తియుఁ।
బాటియుఁజెప్పనేయకట పద్మవిలోచననాగుశత్రులఁ।
దీటనియున్నవారినిఁ తెప్పునద్రుంపవె జానకీపతీ॥

మధ్యమావతిరాగము - ఆదితాళము,

ఓరఘువీరాయని నేబిలచిన, నోహోయనరాదా॥ సారెకుమరివేసారి యన్యముచేరను రామదినేశరా ధీరా॥ ఓ॥ నీడజిక్కి అకలిమాటికివేసరినాలకధరనీ పాటలుపాడగ-మేటిపుకరితల మీాటి కాచుదయ

వ॥ ఇవ్విధంబున దయజూడుమని మొఱలిడుచుండం గొన్ని దినంబులకుతర్వాత తానీషమఱల గోపన్న పైకము చెల్లించెనా యని యడుగ ఖజాంజీలేదన నీదినంబుమొదలా విప్రుని ప్రతి దివసంబును నొక్కొక్కజాము ముండ్లకంపలపై నడిపింపుమనియాజ్ఞాపింప నారాజ భటులు ముండ్ల కంపలమీద నడిపింపగా నప్పుడు రామదాసు శ్రీరాములం బేర్కొని యిట్లనుచున్నారు.

ఉ॥ కానలలోననీవుబహుకష్టమునొందుచు రాక్షసావళిన్।
బూనివధించయోధ్యయును బొందుగనేలినయట్లనేక్రియన్।
నేనుగ్రామమున్విడచి యేమియుదోచకనున్నవాడనో।
భానుకులేశగ్రామమున పట్టుగనిల్పవెజానకీపతీ॥

కల్యాణిరాగము - రూపకతాళము.

రామదయజూడవే। భద్రాచల-ధామాననుబ్రోవవే॥రామా॥ దయజూచి క్షమించిమమునేలు-రామా రణరంగభీమాజగదభి॥ రామా॥ రాజీవదళలోచనా-భక్తపరాధీనాభవమోచనా - రాజరాజకుల। రాజరాజార్చిత-రాజితవైభవరాజలలామా॥రామా ॥ తాటకసంహారణా - మేటిరాక్షసకోటి మదహరణా-నీటుతో శ్రీరామకోటివ్రాసితినీకు-నాటి లేరని సారెసారెకు వేడితి॥ రామా॥ దిక్కునీవనినమ్మితీ - నీపాదముల మక్కువగనిమ్రొక్కితీ-చిక్కులుపెట్టకు-చిన్నిభద్రాద్రిని - గ్రక్కున వెలసిన చక్కనిసీతా॥ రామా॥

వ॥ ఈతీరున స్తుతింపగా నాబాధ నివారణం బగుచుండ మఱి యొకతరి తానీష గోపన్నచేతులనుకట్టికోలలుచు వేసికొట్టుమనగానప్పుడు శ్రీభద్రాచల నిలయునిం దలంచి రామదాసుగా రిట్లని మొర బెట్టుచున్నారు.

ఉ। రామయిదేమిరా నిరపరాధుని దుర్జనులేచుచుండగా।
నేమియెఱుంగనట్టుల సహించకయున్నవదేమిచెప్పగా।
నీమదికింతసహ్యమగునే యికనెవ్వరుసాకురక్షకున్।
కోమల నీలవర్ణ రఘుకుంజరమద్దతి జానకీపతే.

అసావేరిరాగము - చాపుతాళము.

అబ్బబ్బా దెబ్బలకునోర్వలేరా - జబ్బుసేయక నారా తబ్బిబ్బాయెరా॥ అబ్బ॥ నినుపూజించినచేతులనిదిగో కట్టికట్టికొట్టిరెట్టు తాళుదునయ్యా॥ అ॥ రట్టుదీర్చి ఈవేళ గట్టిగానీవునా - చెట్టబట్టి యేలుకోపట్టాభిరామా॥ అ॥ శరణాగతత్రాణ బిరుదాంకుడవుగాదా - శరధిబంధించిన శౌర్యమేమాయెరా॥ అ॥ పరంధామ నీపాదములయానవినరా - పరులకొక్కకాసు నేనియ్యలేదురా॥ అబ్బబ్బా॥

క॥ తానీషయొక్కనాడు। జవానులబిలుపించి ఖైదీదర్తనలడుగగ్।
మానవనాథాగ్రన్యము। తానీయగదలపడతని దండింపదగుగ్॥

వ॥ అని యిట్లనేకవిధంబుల విన్నవించి రాజాజ్ఞనుపొందినవారై.

ద్విపద॥ రామదాసునిదెచ్చి రచ్చలోనిల్పి। కోమలంబైన యాకోకలువిప్పి। కట్టిస్తంభంబునుగట్టిగాబిగిచి-కొట్టిరి కొరడాల గురుతులుపెట్టి-ఏవిరావరహాలు నేవిమొహరీలు।ఏవిరామాడలు నిపుడు తెప్పించు। తెప్పించకున్ననునీదేవరతోడు। నొప్పింతుమిప్పుడునోర్వంగగలవె।వద్దురారూకలునరసతోనిపుడె। పద్దులుసేయక బాకిచెల్లించు। ప్రొద్దులు బుచ్చకుపోవలెమేము। హద్దులుగట్టకుమడ్డిసేయకుము। ఇకమీదమేము నీకెక్కువపనులు। పగగొనియిత్తుము బాగుగావినుము। అనిచేత కొరడాలునంటించగాను। మునిచేతులెత్తుక మొఱలిడదొడగె॥

క॥ గొబ్బునరావు శ్రీహరి। నిబ్బరముగదాటగట్టియీడ్చిబిగింపగ్।
దెబ్బలకెట్లోర్తును నే। నబ్బబ్బా తాళజాల నార్తశరణ్యా॥

బిలహరిరాగము - చాపుతాళము.

రామయ్యభద్రాచలరామా-శ్రీరామ-రమణీయజగదభిరామరామా॥ రా॥ కేవలభక్తి విలసిల్లగభావము-దెలిసినదేవుడవైతె॥ రా॥ ప్రొద్దుప్రొద్దుననిన్ను పొగడుచు నెల్లపుడు-పద్దుమీఱగాను భజనచేసెదను-గద్దరితనమున ప్రొద్దులుపుచ్చుచు - ముద్దులు గొనుచుచు మునుపటివలెనిటు॥ రా॥ నన్నుగన్నతండ్రినామదిలోపనీ - కన్ననితరులగాలి

యేటికిరాఁపై నేటికిరానో॥ ఓ॥మున్నుసభనుపాపన్నలసేయఁగ - మిమ్ము శ్రీకృష్ణయనియన్నఁద్రౌపది కెన్నోవలువలిచ్చి మన్ననఁబ్రోచినవెన్నుఁడ నామొఱవింటివోలేదో ॥ ఓ ॥ బంటునైతినవియుంజపరాగనముంటివి దలిసెముక్కంటివినుతనా। జంటబాయకను వెంటరమ్మని నేనుగోంటి భద్రగిరిరామదాసపోషక॥ ఓరఘు॥

వ॥ అని యిట్లనేకప్రకారంబుల నాశ్రితబాంధవుండగు రామచంద్రులందలంచు భాగవతుని నడిపెంచుతఱి నా ఖడ్గంబులు ధరాతలంబునఁద్రుంగిపోవుటను రాజభటులుగాంచి యాశ్చర్యంబు నొంది మరల కారాగృహంబునకుం గొనిచనియె తద్వృత్తాంతంబు తానీషగారికి తెలియంజెప్పి యికమీఁద యుపాయంబెట్లకోయని నుడివిన।

తోహర॥ అనవినియాజ్ఞాకాఱుతిచేవెలిగెడి యగ్నివలెనుమండి।
పెనగొనివీపునగుంకుఁబెట్టి పురవీధులఁద్రిప్పుచురండి॥ ఇది॥
అనిఖండితముగనాడినపల్కులు నాలకించివేగమున।
నటులచేయుటకునారంభించినహరిదాసుడుమురిపెమున॥ ఇది॥

ద్విపద॥ తడయకకైఖాన తలుపులుదెఱచి। జనునిక్షైవడి ధరాస్థలిబడియున్నబాడబు నేకాంతభక్తాగ్రగణ్యు। జాడదెలియఁగలేక చారులాఘునుని। ఇరుకుసంకిలులనేయ। వరపాదములను । కరములబంధించి। కరుణారహితులు।గ్రిక్కనుక్కనగుండొక్కటితెచ్చి।తుక్కణంగగ భూసురోత్తముశిఖను-నేలకువంచిపదునుగునెత్తి। పెట్టినవీపునపెనుభారమైన, మోపజాలక వోఁసమోరామయనఁగ। కావలివారలు ఖడ్గములూని, తన యిరుప్రక్కల నరుగుచురాఁగ, ఘనభార మగుటచే కాళ్లువడంక, భూతలాధిపునాజ్ఞ పారిపారిభటులు, నీతిగప్పిన యట్టి కూతలతోడ, గోల్కొండ వీధులగొని త్రిప్పుచుండ, నాలుకయెండఁగరమానాథునిమదిని, తలపోసితలపోసి తలయూఁచి యూఁచి, వినుతించె నిట్లని విశ్వేశుఁగూర్చి॥

ఉ॥ దండము రామచంద్రదశరథ్య వినిర్మలకీర్తిసాంద్ర వే। దండరోగవీరభటదండనకోర్వజాలకిపుడుసీ। దండనుజేరినాఁడ పరదైవము వేడఁగజాలనార్తవే । దండశరణ్య నాకభయ దాన మొసంగవె జానకీపతీ॥

ఆనందభైరవి రాగము - ఆదితాళము.

భారములన్నిటికిని నీవేయనుచు నిర్భయుడనై యున్నానురా—దారిదప్పక నీవు దరిచేర్చెదవని ధైర్యము గోచినదిరా—శ్రీరామ॥ భా॥ అతిదుష్కృత్యములు నేనెన్నో చేసితి అయినమరేహరాయెరా। పతితపావన బిరుదువహియించినావని ప్రఖ్యాతిగొన్నానురా—శ్రీరామ॥ భా॥ ఏరీతినైననే నినునమ్మియున్నాడ నన్నేలుకొనుటకీర్తిరా—నేరుపునేరములెంచిచూచుటకు నేనెంతవాడనురా—శ్రీ॥ భార॥ మునునిను జేరి కృతార్థులైనవారి ముచ్చటవిన్నానురా—వినివిననట్లున్నావేమని పలుమారు విన్నవించనేలరా—శ్రీ॥ భా॥ శరణన్నవారి రక్షణసేయు బిరుదు నిశ్చయమైయున్నదిరా—మురిపెముగా నన్నిటికి నేబట్టినది మునగకొమ్మగాదురా॥ శ్రీ॥ భా॥ బహువిధములనిన్ను బ్రస్తుతించుమని బ్రహ్మవ్రాసినాడురా — విహితజనములలో నెవ్వడోయని వేరుజేయక బ్రోవరా—శ్రీ॥ భా॥ వాసిగ భద్రాచలేశుడవని చాలవర్ణింపుచున్నానురా—భాసురముగ రామదాసు నేలునట్టి భావముగన్నానురా — శ్రీ॥ భార॥

శా॥ అంతట్ దాసుడు హామురారి యిటు నేనార్తుండనయి యేడ్వ। గోరంతైనం గరుణించిజూడవయయో రామా పరంధామ శ్రీ। కాంతా ఈ ఘనపాపకర్మములచే గారింపగా జేయకే। సంతాపంబు హరింపజేసి ననునీ సాన్నిధ్యముం జేర్పవే॥

గీ॥ వాలునమ్మెట్లకోర్చిన వజ్రమనగ। గాకలకు వన్నెకెక్కిన కనకమనగ। సాహునిహతికి వెరలనీ రాజనంగ। దన్ను పేయించు బాధలం గలపడయ్యె॥

వ॥ ఈక్రమంబున సీతాపతిని భజియించు నా భాగవతకులాలంకారుని క్రమం బాశ్రితబాంధవుండగు శ్రీరాముని కటాక్షంబున నివారితంబగుచుండ నొకనాడు తానీషా ఇతండెవ్విధంబున కష్టంబులకు వోర్చియుండువాడో మరియునుం జూచెదనని యత్యుగ్రుండై నిండు వేసవిని ఇసుకదిన్నియలపై నిలువుండని యాజ్ఞాపింప భటులతనిం గొనిచని యాలాగునొనర్ప నారామచంద్ర పాదపద్మారాధకుండగు రామదాసుగారు స్వామిని యేమని వేడుకొనుచున్నారు.

యమునాకల్యాణిరాగము - ఏకతాళము.

శరణాగతరక్షణబిరుదని నే శరణంటిగదయ్యా। పాపవకుమని యభయమి
యొసగవె నను గన్నతండ్రివయ్యా॥ శ॥ కంపరదాసిరిలోపగను దశరథనం
దన రావయ్యా-నిరతము నీ నామము నాజిహ్వకు రుచిగాను నియ్యవయ్యా।
శ। నరనారి బాలునిగాచిన శ్రీజగన్నాథ పాపసమయ్య-గరుడవాహనుడవై
ప్రాకన్నులగానుపింపవయ్యా। శ। ఆది దేవమీ చిత్రము భాగ్యము భావ
మెవరిదయ్యా-నీదాసులకును నే దాసుడనయియుంచి రేలుమయ్యా॥ శ॥
హారినీతోటిసమానమైన మా యమ్మ పులికెవరయ్యా॥ కరుణా సాగరుడని
మొరలిడగా నరుదేమిటికయ్యా। శ॥ కోరితి నాదైవము నీవేయని దూరితి
గదవయ్యా-నేరము లెంచి కృపజూడు మనల్లనయ్యా॥ శ। ముద్దులు గుల్కగ
రామదాసుడని ముచ్చటాడుమయ్యా - పద్దుల నీ వేర్చెడి భద్రాచలపతి
నీవేగదవయ్యా॥ శర॥

వ॥ ఇవ్విధంబున గోపన్న యాశ్రమను సహించి రామ కీర్తనంబు చేయుచుండ నావేసంగి తీక్షణం బతనియొడలి సంటకయ్య నట్టియెడ నిది రామానుగ్రహంబుగ దాయసిమచ్ఛయును రాముని చలంచి నృత్యంబు సలుపుచు కీర్తింపుచున్నారు.

ఉ॥ రాముఁడు రక్షకుండు రఘురాముని నమ్మిన బంటు నేను నా। కేమి భ
యంబు చింతలిఁక నేటికి నేమి ఘటించినన్ రఘు। స్వామి దిక్కీర్తి సత్యమిది
సత్యము నాకిక నేమటంచు నే। నీమహనీయ కీర్తిని నిన్ను దనర్చితి జానకీపతీ॥

ఆనందభైరవి రాగము - ఆదితాళము.

రామునివారము మా కేమివిచారము-స్వామిని దేహారము బంగర దజీ
వాధారము॥ రా॥ తెలిసి తెలియ నేరము మా దేవుని దే యుపకారము తల
చిన శరీరము మదిపులకాంకుర పూరము॥ రా॥ ఘోరాంధకారము - సం
సారమే నిస్సారము-శ్రీరాముల యవతారము। మదిఁజింతించు టేహారము॥
రా॥ ఎంతెంతో విస్తారము ఆవింతలయొయ్యారము-ఎంతో శృంగారము
మా సీతేశుని యవతారము॥ రా॥ ఇతర సేవకోరము - రఘుపతి నేసమ్మి
నారము-అతిరాజసులజేరము - మా రాముని దాసులైనారము మదిగం
జిల్లుచున్నారము॥ రా॥

ధన్యాసిరాగము - ఆదితాళము.

కోదండరాములుమముగన్నవారు ధరలో-నాదరించిపెంచివిడనాడ లేరు॥ కో॥ మోహముతోగూడుకతమ్మునిజోదుఖలుల బాధించు వేళలో నాకుభక్తితోడు॥ కో॥ సీతారామనామమే మాజిహ్వయందు యముని దూతలబారదోలెడిదొడ్డమందు॥ కో॥ పట్టాభిరాముల చేయి పట్టినాము మేముగట్టిగ యమునికినామము బెట్టినాము॥ కో॥ ప్రేమతో భద్రగిరీశరావ దేమిరామదాసునిరక్షింప వేగరామస్వామి॥ కోదండ॥

సీ॥ నిఖిలరోగంబులనిర్మూలముగఁజేయు। భవభయంబులనెల్లబాఱ ద్రోలు। బంధనంబులంబటాబంచలుగావించు। నోలయునాపదలను నులి మివైచు। శాత్రవవిజయంబుసతతంబుసమకూర్చు। దూలించుబహువిధ దుఃఖములను। కలజూపకుండదుర్దశలనుదొలఁగించు। సకలశుభంబుల సంగ్రహించు॥ పరమపావనమంగళప్రదమగాన। గలితధర్మార్థకామ మోక్షములలోన।నోసగుభక్తులకొసగని పద్దిలేదు।ఏమిచెప్పుదు శ్రీరామ నామమహిమ॥

గౌళి పంతువరాళిరాగము - ఆదతాళము

శ్రీరామనీనామమేమిరుచిరా-ఓరామనీనామమెంతరుచిరా॥ శ్రీ॥ కరిరాజప్రహ్లాదతరణిజవిభీషణుల-గాచిననీనామమేమిరుచిరా॥శ్రీ॥ కదళీ ఖర్జూరాదిఫలములకధికము - పతితపావననామమేమిరుచిరా॥ శ్రీ॥ దధి ఘృతమధురసఫలములకధికము పతితపావననామ మేమిరుచిరా ॥ శ్రీ॥ నవరసపరమాన్నసవనీతములకంటె నధికమానీనామమేమిరుచిరా॥ శ్రీ॥ అంజనాతనయ హృత్కంజతలమునందు రంజిల్లు నీనామమేమిరుచిరా॥ శ్రీ॥సదాశివుడునినుసదాభజించెడిసదానందనామ మేమిరుచిరా ॥ శ్రీ ॥ సారములేనిసంసారమునకుసంతారకమగునీనామమేమిరుచిరా॥ శ్రీ॥ శర ణన్నజనములసరగునరక్షించుబిరుదుగల్గిననామమేమిరుచిరా॥ శ్రీ॥ తుం బురునారదులుడంబుమీరగగా-నంబుచేసెడినామమేమిరుచిరా ॥ శ్రీ॥ అరయభద్రాచలశ్రీరామదాసునిగాచిన నీనామమేమిరుచిరా॥ శ్రీ॥

గీ॥ ఇవ్విధంబునరామునినేకచిత్త। వృత్తిగోల్వగంభక్తుని వేదనబా పెడస్మయంబునసౌతడుతనువుమఱచి।చిత్రరూపంబుకైవడిచేష్టలుడి।

వ॥ ఈ ప్రకారంబున రామునియందు మనంబు లీనంబుచేసి తన్మయత్వంబుజెంది యొడలెఱుఁగక చిత్రరూపంబుకైవడినుండిన రామభక్తునింగని యాభటులతండునిర్జీవుండయ్యెకాదలంచి కదలించి గోపన్నయని పిలువ కనుదమ్ములం దెఱచి యెదుటనుండు కింకరులం జూచి రామాయను నీబ్రాహ్మణుండు జాలగాడని తలంచియతనింగొనిపోయి బందిఖానాలోనుంచి పరమభద్రంబున గావుండ నొక్కనాఁడా గోపన్న యుదయంబున పలుదోముటకొఱకు నూతికి నీళ్లు చేదబోవు సమయంబున నచ్చట నొకవృశ్చికంబతని వ్రేలమీటిన నప్పుడతండు బాధవలనం బరిభ్రమింపుచు స్వామికి తనబాధ నెఱుకపఱుచుచున్నారు.

ఆనందభయిరవిరాగము - రూపకతాళము.

మేలైనచిటికెనవ్రేలు ప్రాతఃకాలమందునఁగుట్టెతేలు। బాలత్వమున నేనుబావినీళ్ళకుపోయి-కాలుపెట్టఁగచిన్నితేలుపొడిచెనయ్యా। మే॥ చలి వచ్చెనీనొప్పిచేత-దీనివేదనపాపిష్ఠిఘాత-యాలాగైననే నేలాగుతాళుదు మూలమైనగురుమూర్తి-పాదములాన॥ మే॥ మిక్కిలిసలుపుచున్నయది రామగ్రక్కుననాదరించునది-వెక్కసపెట్టుచుకడతేరనీయదు మ్రొక్కెద నాస్వామి-నేనోర్వజాలను॥ మే॥ దరిజూపరాస్వామి కేశవా - ఇట్లు నరులుచేసినరీతిజేసెదవా-పుడమిలోపలభద్రగిరిరామదాసుని వగలనీక కాపాడుతండ్రివినీవె॥ మేలైన॥

వ, ఈప్రకారంబున వృశ్చికకష్టంబైనను రాముని స్తుతించుచు బాధలంబొందక యుండెడి రామదాసునిజూచి భటులతండు మహానుభావుండని చేరవచ్చి యాశ్రమంబున కేలాగున సహించెదవు దీసిబాపికొనుటకేమైన యుపాయాంతరంబులున్నవా యనిన నతండాభటులకిట్లనుచున్నారు.

నాదనామక్రియరాగము - చాపుతాళము.

రామునివారమైనాము ఇతరులగణనసేయము - ఆమహామహుడుసహాయమైవిభవము-గామమ్ముచేపట్టి గారవించునుసదా॥ రా॥ యమకింకరులజంకించెదము - ప్రాణియమునైన ధిక్కరించెదము అమరేంద్రవిభవములదియెంతమాత్రము కమలజునైనలక్ష్యము సేయకున్నాము-గ్రహగతులకు వెఱువబోము మాకుగలిగుండు దైవానుగ్రహము॥ ఇ

హాపరములకుహూకిళ నెవ్వరడ్డుమహారామబ్రహ్మమంత్రముపూనియు న్నాము॥ రా॥ త్రిభువన దేవదేవుండు - రామతీర్థాదుల దైవరాయం॥ శుభదాయిచాలవిభవము బ్రోచిప్రభుడై రక్షించును రామదాసుల నెల్ల రాముని॥

వ, కావునయిట్టిప్రభావముగలరామనామంబునుసర్వకాల సర్వా వస్థయందు దృఢంబగుభక్తికలిగిస్తుతిచేయుచుపూజించుచు కీర్తించుచు నర్తించుచునుండుదినంబె సుదినంబని యాభటుల కెఱింగింపుచు భక్తి పరవశుండై యానందనృత్యంబుసలుపుచు కీర్తనసేయుచున్నారు,

సావేరిరాగము - ఆదితాళము.

దినమేసుదినము-సీతారామస్మరణపావనము॥ప్రీతినైన ప్రాణభీతి నైనకలిమి-చేతనైనమిమ్మేతీరుగదలచిన॥ది॥అర్థాపేక్షనుదినమువ్యర్థము గాకుండ-సార్థకముగమిమ్ము ప్రార్థనచేసిన॥ దిన॥నిరతము మెఱుగు బంగ రుపుష్పములరఘువరునిపదమ్ములనమరబూజించిన॥ ది॥ మృదంగతాళ, ముతంబురశ్రుతిగూర్చి-మృదురాగములకీర్తనలుపాడినవిన్న॥ది॥ ఘన మైనభక్తిచేపెనగొనియీవేళ-మనమునశ్రీరామునిచింతించిన॥ ది॥ భక్తులతోసనురక్తినిగూడుకభక్తిమీరగనుభక్తవత్సలుపొగడు॥ ది॥ దీన శరణ్యమహానుభావయో-గానలోలనన్నుకరుణింపుమనిగొల్చు॥ ది॥ వా సిగశ్రీహరిదాసులగూడుక-వేయుచుగంతులు-వాసుదేవునిబాడు॥ ది॥ అ క్కఱతోడభద్రాచలముననున్న చక్కనిసీతారాములజూచిన॥ దిన॥

వ. ఇవ్విధంబున శ్రీరాముని స్తుతించునట్టి దినమే సుదినంబని రాజభటుల కెఱుకసేయుచునుండెం గొన్నిదినంబులకు గోపన్నకు గర్భ శూలకాన్పించినం దదీయశ్రమంబు నోర్వనోపక రామునిందలంచి మొఱ లిడుచున్నారు.

ఉ॥ రాముడవందునో పరశురాముజయించినయట్టిజానకీ। రా ముడవందునోఖలునిరావణుద్రుంచినమేటితోయతీ। శ్యాముడవందునో సకలశాత్రవసైన్యవిరాదురామునే। నేమనిపిల్తుయ్యయ్య యర పాటికిక్ జెల్ప వెజానకీపతీ॥ ఎదుకులకాంభోజిరాగము - ఆదితాళము.

పాహిమాంశ్రీరామాయంటె-పలుకవైతివి॥ నీస్నేహమెట్టిదని- చెప్పనోహూహూహూహూహూహోహోహో॥ పాహి। ఇబ్బందినొంది యూ

కరిబొబ్బ పెట్టినంతలోనే - గొబ్బునగాచితివటజబ్బు సేయక-నిబ్బరము గానేనెంతోకబ్బమిచ్చి వేడుకొన్న - తబ్బిబ్బుచేసెదవు రామ అబ్బబ్బ బ్బబ్బబ్బబ్బబ్బ॥ పాహి॥ సన్నుతించువారి నెల్లమున్ను - దయతో బ్రోచితివని-పన్నగశాయి నేకనివిన్నవించితి-విన్నపమువినక యెంతోకన్నడ చేసెదవురామ-ఎన్నటికినమ్మరాదు రన్నన్నన్నన్నన్నన్న॥పాహి॥ చయ్యనభద్రాద్రినిలయస్వామివనినమ్మినేను-వేయూఱు విధముల నుతిజేయసాగితి। ఈవిడనురామదాసునికుయ్యాలించిబ్రోవకున్న-నీ-యొయ్యామేమనవచ్చు నయ్యయ్యయ్యయ్యయ్యయ్యయ్యయ్యయ్యో॥ పాహిమాం॥

వ॥ ఈప్రకారంబున సర్వంబును రామార్పణంబనియునురామ భక్తులగువారలకేవిధంబున భయంబు గలుగ నేరదనియు దెల్పు రామదాసుగారివాక్యంబులాలకించి ఈభటులలో కొందఱు దుర్జయులితనికి దైవసహాయంబెట్లుగలుగు రాజద్రోహియగు నితనికి దైవకారుణ్యంబు గలుగనేరదితనికి దగినట్టి శిక్షలుసేయ నుపక్రమింప ఈశ్వరుండితనియందు కృపగలవాడగునేని తానెయితనిబాధమాన్పించుంగాక జూతమని పట్టాకత్తులచే విసరుటక్కై రాజాజ్ఞనుపొందియాకృత్యంబునుపక్రమించు సమయంబున రామదాసుగారేమనుచున్నారు,

ఉ॥ తాపముమాన్పి పాపముల దగ్ధముఁజేసి కృపారసంబునే-వాపయిగుప్పిగుప్పి। శమనామముమాహాత్మ్యంబులోపల౯। పాప్రుగనిను నమ్మియుంటి నను బాయకయుండవెజానకీపతీ॥

కాపిరాగము - ఆదితాళము.

చరణములేనమ్మితీ-నీదివ్య-చరణములేనమ్మితి॥ వారధిగట్టిన - వరభద్రాచలవరదా-వరదా-వరదా-నీదివ్య॥ చర॥ఆదిశేషవన్నరమరనేయకు-మయ్యాఅయ్యాఅయ్యానీదివ్య॥ చర॥ పవమునరాతిని వనితగజేసిన-చరణము-శరణము-శరణము - నీదివ్య॥ చర॥ పాదారవిందమే యాధారమని నేనుపడితి-పడితి-పడితినీదివ్య॥ చర॥ వెయ్యారువిధములకుయ్యాలించితిరా-వయ్యాఅయ్యాఅయ్యానీ దివ్య॥ చర॥ బాగుగనన్నేలుభద్రాచలరామదాసుడదాసుడ-దాసుడ-నీదివ్య॥

వ॥ మఱిన్నేమని గొనియాడుచున్నారు॥

ముఖారిరాగము — ఆదితాళము.

రామ రామ నీవేగతిగద సంరక్షణంబు సేయ — యేమనవుహేదైవమనీమనసింకకరుగదాయ॥ రామ॥ పుడమిలోసనావంటి దురాత్ముడు పుట్టడింకసంటి—విడువబోకుమయ్యా యనిమున్నే విన్నవించుకొంటి॥ రా॥ ఎన్నివిధంబుల బిలిచిన పలుకవు నేమన్నేమంటిమందు। నన్నరాని వైవస్యాతు వేడసకెల్లుతాళుకొందు॥ రా॥ న్యాయమటయ్యా మొక్కిక్కగనామొఱ నాలకించిరావు శ్రీయుతముగ నినుసమ్మిన దాసులకోర్కెలొనగినావు॥ రా॥ స్వామి నేనునీవాడను నాయెడ చలముసేయకయ్యా। ప్రేమదీరగను నిను కొనియాడెద మోము జూపవయ్యా॥ రా॥ నేమమొప్ప భద్రాచల మందిర నినుసమ్మలేదా। ప్రేమజూచి నీబంటగు శ్రీరామదాసునేలరాదా రామ॥ వ॥ ఈప్రకారంబున స్తుతించిన నాభటులు వేసినవిసుకత్తులచేసతండు బాధలం బొరయక, మఱియును రామా దయయుంచి బ్రోవుమనుచున్నారు.

క॥ తటమట మేటికిం జేసెదు। కటకట పరమేశ ముప్పు ఘంటాకర్ణ। ఎటువలె బుణ్యుని జేసితివటువలెనను బ్రోవరా వెయంబుజ నాభా॥

మధ్యమావతిరాగము — అటతాళము.

రామనను బ్రోవగరాదా సన్నుగన్న సీతా భామామణికైన జాలి లేదా। నానిరాకరిసీకు। ప్రేమలేకుండుటమర్యాదా రక్షించేభార। మేమైన మీకు లేదా—భద్రాచలధామా సుంతైన వెనుక। నిలుపున నిలుచుటకాదా॥ రా॥ నీలోనజగములుండుగాక జగములలోన లీలతో నీవుండుగాక ఈ జాలిచేత నేలాగుతాళుదు। నెందాకసను బ్రోవలేక యీలాగు పనుండుటపరాకా—యెంతో లేకనక॥ రామా॥ నానాటికెంతో సులభమున నీవనుపెన్ని—దాసము దొరకెనుమాకు శానా—ఎటులైన నిన్ను మానా నాకన్నులా నా—పరదైవాలకు మ్రొక్కెదరా—జగతిగర వచ్చినా గా — నీవాడను గానా॥ రా॥ ఈసమయమున రామదాసపోషక చిన్నెలా భద్రాచలవాస—తెలిసికృప—జేసిరక్షింపప్రయాసలమరికవర్గనివాస—గాసిమాన్పు శ్రీనివాస — గావకుంటిదిబాసా॥ రామా॥

చ॥ పిలిచిన బల్కవేమిసను బ్రేమనుగన్నులజూడవేమినే। దల
చినతప్పులన్నిమఱితప్పకచూచెదవేమియయ్యయో । పలుమఱునీవెది
క్కనుచుంబట్టితినీపదపద్మయుగ్మముం। బలుచదనంబుజేసినను బాముల
బెట్టకుజానకీపతీ॥ వ॥ హేసీతాపతేనన్నురక్షింపకపోవుటకు కారణ
మేమనుచున్నాడు. సురటిరాగము - ఆటతాళము.

స్వామీ నన్నురక్షింపవేమి-సీతారామస్వామీనన్ను రక్షింప
వేమి॥ స్వామి॥ మరువకనిన్నే నమ్మియుంటి - ఎంతైనగాని పరదైవ
ములవేడనంటి - నీదివ్యనామ - స్మరణ నెప్పుడు చేయుచుంటి -
సత్కృపనిహ - పరము లిచ్చువాడని యుంటి - ఎందున నైన.
మీసరివేల్పు లేదని - మరిమరిచాటుచుంటి ॥ స్వా ॥ జాతినాతి
జేసినావు - అజామిళు నిర్హేతుక కృపబ్రోచినావు ప్రహ్లాదునిప్ర
ఖ్యాతిగనురక్షించినావు। ద్రౌపదికిదయచేతచీరలొసగినావు। నామీద
నేమిహేతువోగానీదయసుంతైనరానియ్యవు॥స్వా లీలావిభూతిజనమ్ముల
నేత్తుచుండెడిమేలు నీపాటినాకుచాలు।ఎంతనిబతిమాలుకొందుననునిపా
లుచేయుటేపదివేలుభాగ్యములు దోషాలు చూడకనన్ను నేలుకొనుటే
నాకుమేలుసంతోషములు॥ స్వా॥ సకలలోకములునీలోను।లోకములబా
యకనీవుసంతోషముతోను ఉన్నాడననుచు, ప్రకటించి శృతులుచాట
గాను। కర్ణములావోద।కరముతోడనెవిన్నానుయిట్టివాడవు।యికనీ
వుబ్రోవకున్ననెవరుబ్రోచెదరనను॥ స్వా ॥ దాసమానసపద్మభృంగా॥
సంతతచిద్విలాసపక్షిరాజతురంగా-శ్రీసీతామనోల్లాసా యింద్రనీల శు
భాంగా-శ్రీ భద్రాచల, వాసాసత్కృరుణాంతరంగా। యేవేళ రామదా
సపోసన్నమైనకరుణాసాగరరామా।స్వామి।

వ॥ ఇవ్విధంబున బేర్కొని మఱియు నేజేసిన నేరములేమి
స్వామీయని వేడుచున్నారు. అసావేరిరాగము-చాపుతాళము.

సీతారామస్వామీ-నే - చేసిననేరమేమి॥ఖ్యాతిగనీపదకంజయు
గమునే-ప్రీతిగదలపక భేదమెంచితినా॥సీతా॥ రంగుగనా పదివేళ్ళకురత్నపుటుంగరములునిన్నడిగితినా, సంగతిగంగయుత లువపాగాలంగీలడిగితినా॥ చెంగటిభూసురపుంగవులెన్నగచెవులకుచౌకట్లడిగితినా।ము
వ్వలుగొలుసులు ముత్యపుసరములుఅంగనలకునిన్నడిగితినా॥సీతా॥ శ్రే

మతో నవరత్నంబులు దాపిన హేమకిరీటంబడిగితినా – కోమలమగునీ మెడలో పుష్పదామములిమ్మనియడిగితినా – మోమాటంబిడకుండగ నీకగు మురుగులు గొలుసులునడిగితినా – కమలేక్షణమిము సేవించుటకై ఘనముగ రమ్మని నే బిలచితిగాని॥సీ॥ తరుచుగ నీపదములకమరిన సరిగె జ్జెలనినునడిగితినా। కరుణారసముప్పొంగగ గజతురగములిమ్మని నే డిగితినా । పరమాత్మక నీ బంగరు శాలువపై గప్పగ నేనడిగితినా – స్మరసుందర సురవరసంరక్షణ ధనమిమ్మని నిన్నడిగితినా॥సీతా॥ ప్రశస్త భద్రాద్రీశుడవనినిను ప్రభుత్వమిమ్మనియడిగితినా॥ దశరథసుతుని చేత ధరించిన – దానకంకణంబడిగితినా విశదముగా నీ మేలిమి మొలనూల్ వేడుకతో నిన్నడిగితినా – ఏనును భూమిని కుచ్చెలనేలకు నెక్కువగా నిన్నడిగితినా। సీతారామస్వామీ॥

వ॥ ఇత్తెఱంగున నన్నుం గరుణించి కాపాడవయ్య పట్టాభి రామస్వామి యనుచున్నారు. సౌరాష్ట్ర రాగము – ఆది తాళము.

కరుణించు దైవలలామా – అహా – పరమపావననామ పట్టాభి రామా॥ కరు॥ అన్నవస్త్రములిత్తుమనుచు – దొర – లన్నారుమని చెదమనుచు – అయురన్నం ప్రయచ్ఛతియనుచునూర – కున్నాననీవెఱుకున్నావనుచు॥ కరు॥ మఱియింత కాలముదనుకా। మిమ్ము మఱచితినని తప్పుగానక। మమ్ము దరి జేర్చు మింత లేదసకా। మీది। శరణాగతత్రాణబిరుదటుగనుక॥ కరు॥ పరులను గొలుచుటకన్నా। భద్రగిరి రాఘవుల వేడుకొన్నా ఇహపరములు గలవని విన్నా। శ్యామసుందర మందహాసముఖ రామదాసప్రసన్నా॥ కరుణించు॥

వ॥ ఓ భద్రాద్రినిలయా మీరె దైవమని యింత కాలము వఱకు నోర్చితిని కాపాడక యుపేక్షించుటకు కారణము జెప్పుమని కీర్తన జేయుచున్నారు॥ పంతువరాళి రాగము – ఆట తాళము.

దైవమవని మీర లేకా, యింత తాళితిగాక పరాకా, దేవుడవని నిన్ను దీనత వేడితి, కావ లేని బిరుదు కారణమేమయ్యా॥ దైవ॥ కొలువు నిల్పి నన్నేలుకోరాయిదా। నీవు తలచవదేమి యెడాయియా తలచిన నేమియో యా నీకు నేనాదేమి కూరాయి, ఇక నీ మహిని గగపు పెన్నిటసిలుపుదు, అలచెడనిబంటనౌరా నన్నేలుగదా॥ దై॥ ధోరణై సందుకు బైలెచదురా। మూలదూసుక తలజూపవేరా॥ నీ సాక్షివారి బోసదురా। పెద్దసాహెబులున్నారని బె

దురా॥అబ్బరమునమూలడబ్బయ్యలేకను బొబ్బరించుచునోటిపై వులుత
డిపెదవు॥దై॥ కలిగియునీకింతలండా॥అరిగట్టుమనా యెదురండా చెలున
మైనపూలదండా మెడజుట్టుదు రాముకోదండా॥ ధరలోకరాకరిని దరిజేర్చి
సామ్మకు । గురిజూపకున్న నేగుండె తిక్కనుకూసు॥ క్రై॥

వ. ఓభద్రాద్రీశ్వరా పెట్లుహోవలకై యాచించ లేదుగానినోటి
మాటలైన యాడరాదా పలుకు బంగారమాస్వామీ యనుచున్నారు.

ఆనందభైరవి రాగము – రూపకతాళము.

పలుకే బంగారమాయెనా–కోదండపాణి – పలుకే బంగారమా
యనా॥పలుకే బంగారమాయపిలచినపలుకవేమి–కలలోనైనా నామస్మరణ
మఱువచక్కనితండ్రి॥ పలుకే॥ ఇగపుగనిసుకలోన బొరలిన యుడుత భ
క్తికి–కరుణించిబ్రోచితివని నెఱనమ్మితినిన్నేతండ్రి॥ పలుకే॥ ...పుగ
నిసుకలోన బొరలినయుడుతభక్తికి–కరుణించిబ్రోచితివని నెఱనమ్మితి
నిన్నేతండ్రి॥ పలుకే॥ ...శిలనాతిగ జేసి భక్తులముచ్చటప్రఖ్యాతి నొందితివని
ప్రీతితో నమ్మితితండ్రి॥ పలుకే॥ ఎంత వేడినానీకు–సుంతైన దయరాదు–
పంతముసేయ నే నెంతటివాడనుతండ్రి॥ పలుకే॥ శరణాగతత్రాణ బిరు
దాంకుడవుగావా–కరుణించు భద్రాచల వరరామదాసపోష॥ పలుకే॥

వ. పలుకుబంగారంబైనను నీదయకుకూడ పాత్రుడను గానా
జానకీ మనోవల్లభా యనుచున్నారు.

పున్నాగవరాళిరాగము – ఆదితాళము.

ఏలదయరాదే రామయ్యనీ – కేలనయరాదే – శ్రీల మేలుకై
పాలుబడితినని–యేలయీడంభము చాలుచాలునిక॥ఏల॥ బ్రహ్మాదులకైన
గదే–అహోపరబ్రహ్మకావగదే–బ్రహ్మజనకభవ బ్రహ్మేంద్రాదులు –
బ్రహ్మానందము పాలైనారట॥ ఏల॥ శాపములచేత–రామయ్యనే–నోప
లేనుగదే–శ్రీపతిభూపయే ప్రాపులేకమా–ప్రాపే గోరితి గోపరూప యిక॥
ఏల॥ తలచగజాల–నానందబాష్ప–జలములూరెగదే నీలనీరదనిభకోమ
లరూపభద్ర–శైలవాస రామదాసునేలగ॥ ఏల॥

వ. పలుకు బంగారంబైననునీకుదయరాకుండినను ననురక్షింప
నినుదప్ప నన్యులు లేరుగాన దశరథరామా గోవిందాముకుందా యని
వచించెద ననురక్షింపుము లక్ష్మణాగ్రజా యనుచున్నారు.

కాపీరాగము - చాపుతాళము.

దశరథ రామ గోవిందా-మముబ్రోవయ జూనుపాహిముకుందా॥ దశ॥ దశముఖ సంహార ధరణిజ పతిరామశశిధరపూజితశంఖచక్రధర॥ దశ॥ మీపాదములేగతిమాకు మమ్మేలుకోస్వామిపరాకు - మాపాలగలిగినశ్రీపతియిప్రొద్దు కాపాడిరక్షించు కనకాంబరధర॥ దశ ॥ నారాయణవాసుదేవా-నిన్ను-నమ్మితిమహానుభావా - గరుడగమనహరి గజరాజరక్షక-పరమపురుషభక్తపాపసంహరణా॥ దశ॥ధరను తారకనామమంత్రము-రామ-దాసులకెల్లస్వతంత్రము-ఇరవుగ కృపనేలు మిపుడు భద్రాద్రిని - స్థిరముగనెలకొన్న సీతామనోహర॥ దశరథ॥

వ. అనిమతియును ఓ భద్రాద్రినిలయా ప్రణతార్తి భంజనా పరమపురుషాయని సంభోదనరూపముగ కీర్తనము చేయుచున్నారు.

ఆహిరిరాగము - ఆదితాళము,

రామహోసీతారామహో॥ రామ॥రామహోనేశరణన్ననామొఆలించికావవు-కరుణలేదుగదరనాదుష్కర్మమేమొ తెలియదాయ॥ రా॥ మ్రొక్కినిన్నువేడగా నాదిక్కుజూడవేమి సేయుదు - చక్కనయ్య నాయందెక్కడివైరముబుట్టె॥ రామ॥ ఎట్టకేలకైననిన్ను గట్టిగా నమ్మితినేను-పెట్టుపోతలడుగలేను వట్టిమాటాడంగరాద॥రామ॥ నన్నురక్షించుటకుఎన్నరానిబరువదేమి మన్ననజేసినేడు నాకన్నులకెదురైవసించు॥రామ॥ దినముదినమునీచుట్టు దీనుడై నేతిరుగగాను-కనికరమింతైనలేక కఠినమిలాగాయగదరా॥ రా॥ సారెసారెకునిన్ను వేడిభారకుడవనుచునమ్మి కోరిపిలిచినానునన్ను తేరిచూడవేమిసేయుదు ॥ రా॥ చాలగానమ్మితి శ్రీరఘునాథస్వామి భద్రశైలవాస యేలుకొనుము రామదాసు నెప్పుడు నేమరక॥ రామ॥

వ. ఇన్నిదినంబులుగ నీబందిఖానయం దిడుములబడుచు నినువేడుచు ఆడుచు పాడుకొనియుండ నొక దినంబుననైన నీగతి యిటులాయగా యని నీభక్తుడ నైననుంజూచి యాదరించవైతి నికనైన ప్రత్యక్షంబై పలుకరాదా యనుచున్నారు.

కాంభోజిరాగము - ఆటతాళము.

ఇక్ష్వాకుకులతిలక యికనైన బలుకవె రామచంద్రా-నన్ను రక్షింపుమిక యోరఘుకులతిలకా శ్రీరామచంద్రా॥ ఇ॥౧॥ చుట్టుప్రాకారములు సొంపుతో గట్టితి రామచంద్రా-ఈ-ప్రాకారమునకు బట్టె పది వేల వరహాలు రామచంద్ర॥ఇ॥ ౨॥గోపురమంట పాల్కుదురుగ గట్టితి రామచంద్రా - నన్ను క్రొత్తగ జూడక నిత్తరిబ్రోవుము రామచంద్రా॥ఇ।3॥ భరతునకు జేసితి పచ్చలపతకము రామచంద్రా-ఈపతకమునకు బట్టెపది వేల వరహాలు రామచంద్రా॥ ఇ॥ ౪॥ శతృఘ్నునకు నేను చేసితి మొలత్రాడు రామచంద్రా-ఆ మొలత్రాటికిపట్టె మొహరీలుపది వేలు రామచంద్రా॥ఇ॥ ౫॥ లక్ష్మణునకు జేస్తిముత్యాలపతకము రామచంద్రా - ఈపతకమునకు బట్టెపది వేలవరహాలు రామచంద్రా॥ ఇ॥ ౬॥ సీతకు జేసితి చింతాకు పతకము రామచంద్రా - ఈపతకమునకు బట్టె పది వేలవరహాలు రామచంద్రా॥ ౭॥ వాహనములు మీకు వరుసతో జేసితి రామచంద్రా - జగన్మోహనసంకెళ్ళు వేసిరి కాళ్ళకు రామచంద్రా॥ ఇ॥ ౮॥ కలికితురాయి నీకు పొలుపుగ జేసితి రామచంద్రా - నీవు కులుకుచు తిరిగెద వెవరబ్బసొమ్మని రామచంద్రా॥ ఇ॥ మీతండ్రి దశరథమహరాజు పెట్టెనా రామచంద్రా- లేక మీమామ జనక మహారాజు పంపెనా రామచంద్రా॥ ఇ॥ ౧౦॥ అబ్బబ్బ తిట్టితినని యాయాసపడవద్దు రామచంద్రా ॥ ఈదెబ్బల కోర్వక అబ్బ తిట్టితినయ్య రామచంద్రా॥ఇ॥ ౧౧॥ ఏటికిజల్లిన నీళ్ళాయె నా బ్రతుకు రామచంద్రా-నేను-అధము నాలికంటె సన్యాయమైతిని రామచంద్రా॥ ఇ॥ ౧౨॥ సర్కారు పైకము తృణముగ నెంచుమి రామచంద్రా॥ఈదెబ్బరమునుగాచియప్పుదీర్చుమయ్య రామచంద్రా॥ఇ॥ ౧3॥ కౌసల్యపుత్రుడ దశరథతనయుడా రామచంద్రా॥ కావు క్షేమముగ భద్రాద్రిలో నెలకొన్న శ్రీరామచంద్రా॥ఇ॥ ౧౪ ॥ భక్తులసందడి జేనిపరిపాలించెడి శ్రీరామచంచంద్రా - నీవు క్షేమముగ శ్రీరామదాసుని నేలుము రామచంద్ర॥ ఇక్ష్వాకు॥ ౧౫॥

వ. ఓభద్రాద్రినివాసా నామీద నీకు దయరాని కారణంబును జెప్పుమని వేడుచున్నారు.

ఆనందభైరవిరాగము - ఆదితాళము.

ఏమిటికిదయరాదు శ్రీరాములు॥నన్ను॥ఏమిటికి రక్షించవు-శ్రీరాములు॥పరులను నేవేడబోను-శ్రీరాములు-నీకే-కరములు చాచియున్నాను-శ్రీరాములు॥ ఏమిటికి॥పంద్రెండేండ్లాయెను నేను-శ్రీరాములు॥ బందీఖానాలోనె యుండినాను-శ్రీరాములు॥ అన్నము తెమ్మనుచు నన్ను-శ్రీరాములు॥ ఇప్పు-డరికట్టడలచియున్నారు శ్రీరాములు॥ఏమిటికి॥ తానీషగారిజవానులు - శ్రీరాములు॥ నన్ను - తహసీలు చేయుచున్నారు-శ్రీరాములు॥ ఏమిటికిదయ॥ ముచ్చటైననీమాడ వేమి-శ్రీరాములు నీవు-ఇచ్చేయర్థము లియ్యవేమి - శ్రీరాములు॥ ఏమిటికి నీచేతగాకున్నదికను-శ్రీరాములు॥ మాతల్లిసీతమ్మ లేదా-శ్రీరాములు ॥ఏమిటికి॥ మాతల్లిసీతమ్మకైనా-శ్రీరాములు॥ నేను-మనవిచెప్పుకొందునయ్యా-శ్రీరాములు॥ ఏమిటికి॥ ఆసించియుండినదాసుని - శ్రీరాములు॥ నీకుపోషించెడ్డారము లేదా-శ్రీరాములు॥ ఏమిటికి॥నిన్నేనమ్మినానయ్యా శ్రీరాములు॥ నేను-గట్టిగానానమ్మదిలోను-శ్రీరాములు॥ ఏమిటికి॥ ఇల్లువెళ్ళి రావదేమి-శ్రీరాములు-మీకు-విడిదిభద్రాచలమాయెనా-శ్రీరాములు ॥ ఏమిటికి॥వాసిగభద్రాద్రి వెలసిన శ్రీరాములు॥రామ-దాసుని రక్షింపరాదా-శ్రీరాము॥

వ. ఇట్లు దృఢప్రజ్ఞుండైన రామదాసు రాములంగూర్చి ఇట్లని దూరుచున్నారు.

మధ్యమావతిరాగము - చాపుతాళము.

నిన్ను బోనిచ్చెదనా-సీతారామ-నిన్ను బోనిచ్చెదనా నిన్నుబోనిచ్చెదనానన్నురక్షింపక-ఎన్నివిధములనాకన్నులానరామ॥నిన్ను॥ రట్టుచేసినిన్నరికట్టుదునింక-దిక్కుగలిగితే మొఱబెట్టుకోరరామ॥నిన్ను॥ గట్టిగనీపాదకమలము లెప్పుడు-పట్టినామదిలోగట్టివేయుదురామ॥ని॥బడిబడి మీవెంటబడిదిరుగగనెంతో-జడియకనీవెంపు జరిగెడవురారామ॥ ని॥ మావాడనిమొగమాటములేకున్న-సేవజేసిగవ్వచేయుదురారామ॥ ని॥ నీవుభద్రాచల నిలయుడవైనన్ను-కావవయ్యారామదాసవిలాస॥నిన్ను॥

వ. నాకుమోక్షమియ్యక నీవడుగుదాటగూడదనుచున్నారు.

మధ్యమావతిరాగము - అటతాళము.

బిడియమేలనిక మోక్షమిచ్చినీవమగుదాటిపోరా-తడవాయెను నేనోర్వలేను దొరతనముదాచుకోరా॥ బిడి॥ మురియుచునిపురను జెప్పి నట్టువినముచికుందుడనుగాను-అటుదుమీరర తలనెగుర వేయ నేహనుమంతుడగాను-సరగునబిచ్చులపూట ఖినినేజాంబవంతుడనుగాను-బిరబిర మీవలలోపలబడ నేవిభీషణుడనుగాను-మాను। బిడి॥మాయచేతవంచింపబడగనేనా - మహేశుడనుగాను - న్యాయములేకయె ఇటునటుదిరుగనునారదుండగాను - ఆయముచెడిహరినరుడని కొలువను నర్జునుండగాను-దాయాదుడని మదిలోమురియనుదశరథుడనుగాను-మాను॥బిడి॥ గరిమతోడమాసీతనుజూచి కాచిరెసందాకా - పరగభద్రశేఖరనివాసా పరబలసంహారచాపానరహరిననురక్షింపుము వేగమెనారాయణరూపా మరిచినిదుకలో నైననుమీవపద సరిసిజములుమరువ॥ బిడియ॥

వ. ఓభద్రాద్రినిలయా నాకభయంబొసంగక నిన్నడుగుదాట నియ్యననుచున్నాడ.

వరాళిరాగము - రూపకతాళము.

అడుగుదాటి కదలనియ్యను-నాకభయమియ్యకనిన్నువిడువను॥ గడియగడియకు తిరిగితిరిగియలగితిని వేసరికివచ్చెను-గడుపువప్పిన నేను నికబహుదుడుకుతనములు సేయుచునునిను। అడుగు॥ కుదుకుగకూర్చుండనియ్యను-నీకుకోపమొచ్చినభయపడను-ఇదిమదినివె లీంగియును నిక మొగమాటమేమియు లేమగకనా - హృదయకమలమునందు నీమృదుపదములను బంధించివేయుచు॥ అడుగు॥ రేపుమాపనిజరిపితేను-నాపుజేసెడువాడగాను-ప్రాపునీవనినమ్మికొలిచిన పాపములనెడబాపిదయతో- తేపతేపకునీదుమోమిటుజూపకుండినవోర్వనుమిమ్మా॥ అడుగు ॥ పతితపావనబిరుదులేదు-నన్ను-పరిపాలనసేయరాదా-ప్రతిదినంబును దేవతలు భూపతివటంచును వేడిననునీ - హితవుజనములు వచ్చినను వేడకొనినను విడువనిన్ను। అడుగు॥ రాక్షసాంతక సీతారమణా - సారసాక్ష సద్గుణభక్తాభరణా - ఈక్షణంబున దీనజనుడని మోక్షమియ్యక యుంటివైనను-సాక్షిబెట్టినేడునేనొక దీక్షచేసాధింతు నిన్ను ॥ అడుగు ॥ భూరిభద్రాచలవాసా-రామ-భుజగశయన భక్తపోషా-కూరిమిగనిను విడిచిపె

ట్టినధరణిలోభద్రాద్రిరాఘవ రామదాసుడనెడి నామము మూరుపేరున బిలువునన్ను॥ అడుగు॥

వ॥ అనియివ్విధంబునబుడమిపట్టిమగనిబ్రార్థించి వేసరియో రామనాకొడవదీర్చుటకు నీకుసమర్థత లేదయ్యెనేనీజగదంబయగుసీతా మహాదేవికయినజెప్పి సామాన్యజనకృతబాధాపీడితుడనయిభగవద్దాస్యంబుగోరియుండెడినన్ను బాధావిరహితునిగా జేయింపరాదా దాసజన సంరక్షణముసేయుట నీకుమేరగాదా స్వామీయని గోపన్నగారు మొర బెట్టుచున్నారు. ఆనందబయిరవిరాగము-రూపకతాళము.

రామానీచేతేమికాదుగా-సీతాభామకైనచెప్పరాదుగా॥సామాన్యులునన్ను సకలబాధలుపెట్ట నామొరాలకించిమోమైనజూపవు॥రా॥ శరచాపము శక్తిదప్పెనా। నీశౌర్యముజలధిలోజొచ్చెనా। కరుణమాలి పైకముదెమ్మని భక్తవరులబాధింపనీధైర్యమెక్కడబోయె॥రా॥ శంఖ చక్రాల్బట్టినందుకు-దాసజనులరక్షింపవదెందుకు - పంకజాక్షభక్తపరి పాలనలేనిసొంకములేగానిబింకములేదయ్యా॥ రా। తల్లితండ్రివనుకొంటి ని-నాయుల్లములోనమ్మియుంటి ॥ కల్లరిజనములుకారుబారుసేయ-చల్ల నికృపనాపైజల్లనైతివిపుడు॥ రా॥ ఇంటివేలుపనుకొంటిని-నీకంటెదైవ ములేదంటిని-ఒంటిగాపైకమునొప్పించుమనియంటె వెంటనంటినాజంట రానైతివి॥ రా॥

వ, ఇట్లనేకప్రకారంబుల రాముని దూరలరంబుగాని దీర్ఘ కాల బిక్షుకు వగచివగచి॥

ద్విపద॥ అనియిట్లురామదాసారాటముననను, తనమదివిసికియిట్లు తలపోసె-రామచంద్రునినమ్మిరవ్వపాలైతి । భూమిజ పదపద్మములకు మొక్కులిడి-నాపాటు లెరిగించనయముగానన్ను - కాపాడదలచును కన్నతల్లికిని పుత్రులపైబాళిపోలగాహెచ్చు-గాత్రిములాడిన కడుగుం దుచుంద్రు-కావున మాయమ్మకల్పకవల్లి సేవింపరక్షింతు సీతమ్మతల్లి యనియెంచి సీతామహాదేవినపుడు - తనదుహృత్పద్మమం దనువొంద నిల్పి యోమహామహరాణి యోమధురవాణి - యోమంజు భాషిణీ యోహూపురాణి-యోజగత్కారిణీ యోరమారమణి - యోజగన్మో

హీనియోజగజ్జనని మకుౘవమీఁట శ్రీమాతనఁజూడు-మొ్రక్కెదనని యిట్లు మొరలిడ దొడఁగె.

గీ॥ ప్రేమతోడుత రాముల పేర్మిఁ దలఁచి। విసికి వేసారి మనమున వెతలఁజెంది। జానకీదేవిపదములు సాగిమొ్రక్కి। శ్రుతమొనర్పంగఁ దొడఁగె నాసుజనహితుఁడు॥ అసావేరిరాగము-చాపుతాళము.

రామచంద్రులునాపయి చలము చేసినారు సీతమ్మ చెప్పవమ్మ। కటకటా విన డేమి సేయుదు కఠినచిత్తుని మనసుకరుగదు-కర్మములు నెటులుండుఁగద ధర్మమే నీకుంఁడునమ్మ॥ రా॥ దినదినము మీచుట్టు ధీరతతో తిరుగఁగ దిక్కెవ్వరికనోయమ్మ - దీనపోషకుఁడనుచు వేఁడితి - దిక్కులన్ని యుప్రకటమాయెనుఒక్కమాఱైనను వినఁడు యెక్కువేమనితలతునమ్మ॥ రా॥ కౌసల్యతనయుఁడు కపటము చేసినాఁడు-కారణమిటులుండెను-కన్నడ చేసెదవా-నీకన్నులకు వైభవంబని విన్నపింపఁగదవమ్మ నీకన్న దిక్కెవ్వరో యమ్మ॥ రా॥ దశరథాత్మజుఁడెంతో దయశాలియనుకొంటి - ధర్మహీనుఁడేయమ్మ దాసజనులకు దారియితఁడట వాసిగ భద్రగిరీశు రామదాసునిఏలినాఁడట-రవికులాంబుధిసోముఁ డితఁడట॥ రామ। వ॥ అనిమఱి న్నేమనుచున్నారు॥ శహానారాగము-చాపుతాళము.

జనకతనయనాదుమనవి గై కొనిజగజ్జనకునితో దెల్పవే ఓజననీ॥ జనక॥పనిబూనినను బెట్టు బాధలన్నియనుపాటించి మహిలెన్నగా-ఓజననీ జనక॥ పన్నెండేండ్లనుండి పగలు రేయి నాపన్నుడనై మిమ్ముఁగోర ఓజననీ॥ జనక॥ ఎన్నెన్నో విధములసన్నుతించినగాని కన్నులఁజూడడాయె వోజననీ॥ జనక॥ కన్నీరు లేకుండనున్న తీరునా కెన్నఁడు లేదుగదా॥ ఓజనీ॥ జనక॥ కన్నతండ్రులింతకరుణమాలిభువినియున్న వారలుగలరా - ఓజననీ॥జనక అజునిహరునిపేర్మి నాశ్రయించి నన్నాదరించకపోదురావోజనని॥జనక॥ గజరాజు మకరిచేఁగాసిజెంది వేడఁగాచిరక్షింపలేదావోజనని॥ జనక॥ నిజముగనీపాదభజనచేసిన వానినిర్దయుఁజూచినారు వోజనని॥జనక॥అసిపత్రములఁబూనియుక్తులయినొసలిపై వినయమందుచు నెప్పుడు॥ఓజనని॥ జనక॥మీసమీసమునుక్షారమీసముల్దువ్వుచుకసిదీర నన్నొడిసి ఓజనని॥ జనక॥ ఆశనిపాతములనన్నలసటపడనొంగనుపిసరిపిసరికొట్టగా ఓజనని॥జనక॥ వశముగాదునిమిషమయిన ఓర్వఁజాల జలజాక్షిదిక్కెవ్వరే ఓజనని॥

జనక॥ గడియగడియకునన్నుకదిసి దూతలవలెకడుభీతి నొందింపగాఓ జనని ॥ జనక॥ యెడతెగనియాపదయే ప్రొద్దుగలిగెమ నెవరితోవిన్నపిం తు ఓజనని॥ జనక॥ తడవేలపయికము తెమ్మని తహశీలుదారినిసేయిం పగాఓజనని॥ జనక॥ ఇడుములబడలేనునుర్విప్రాణములువిడిచిమిం ముజేరెద॥ ఓజనని॥ జనక॥ అదిగోవచ్చెదరనియిదిగోవచ్చెదరనిఎదురు జూచుచునుండగఓజనని॥ జనక ॥ ఒదిగి చిన్నబోయి బంధిఖానలోనే నొంటరిగానుంటిగ-ఓజనని॥ జనక॥సుదతిరో తెల్లవారకిన వెనుక నన్నింక బ్రతుకనియ్యగుభటులు ఓజనని॥ జనక ॥ అతిభీతినొందినే నార్జించితిని మిషమాలస్యమిక సేయకు ఓజనని॥ జనక॥పరమపురుషుడింతయరమర జేసినపరులనెవ్వరివేడుదు ఓనని॥జనక॥సరసిజోదరునకు సమ్మతిగాకున్న సత్కీర్తితక్కువ కేఓజననీ॥ మరిమరిమిమ్మెప్రుకుమందలించినామనసు- స్థిరైపోయెగా-ఓజనని॥ జనక॥ సిరినాయిట్టముచెల్లానేటివరకు వెరవుల న్నియుదీరెగా ఓనని॥ జనక॥ అతివరోయన్నదమ్ములనిటుబంపు యర్థ ముతోగూడను ఓజనని॥ జనక॥ గతివేరెలేమ సద్గతినొందించుట పతిత పావముడుదప్ప ఓజనని॥ జనక॥ ఇతరమెరుగ మీరేగతియని నమ్మిక నిదివరకున్నాడను-ఓజనని॥జనక॥ సతతముభద్రాచలరామదాసునిసంత రించసమయము-ఓజనని॥జనక॥ వ॥ మరిన్నేమనికొనియాడుచున్నారు.

కల్యాణిరాగము - ఆదితాళము.

ననుబ్రోవమనిచెప్పవేసీతమ్మ - ననుబ్రోవమనిచెప్పవే ॥ నను బ్రోవుమనిచెప్పునాతీశిరోమ్మణి జనకునికూతురజననిజానకమ్మ॥ పక్కను చేరుక చెక్కిలినొక్కుచు-చక్కగమరు కేళిచొక్కియుండెడివేళ॥నను॥ లోకాంతరంగుడు శ్రీకాంతనినుగూడియే కాంతమున నేక శయ్యనున్నవే ళ॥ నను॥ అద్రిజవినుతుడుభద్రగిరీశుడు నిద్రమేల్కొనువేళ నెలతరో బోధించి॥ ననుబ్రోవు॥

తోహరా॥ అనిపలుమారటుప్రార్థనసేయగనాలకించిసీతమ్మ। తనపతిస న్నిధిసల్పి వేడుకొనెదాసునిమొరవినిలెమ్మ॥ ఇ॥ తనయునికాపాడుట కీవిప్పుడు తడవులేకయే తెమ్మ। శరణనభక్తునిగాచియు శరణాగత బిరుదుచేకొమ్మ॥ ఇ ॥ మున్నుప్రహ్లాదువిభీషణు గరివరు మొరవినిగా వగలేదా। అనుదినమును వేడెడిగోపననాదరింపగృపరాదా॥

ద్విపద. అనియిట్లురామదాసడలుకొనంగ-విని జానకీదేవి విలసి ల్లుకృపను శ్రీమించునవరత్న సింహాసనమున-సౌమిత్రిభరతుండు శత్రు ఘ్నుడధిక-వినయంబుతోఁగొల్వవిబుధులు మెచ్చ మునివరుల్గొనియాడ మోదంబుతోడ-నింపోలగంబుననివసించియున్న - చండాంశు తేజునిస త్యసంకల్పు-శ్రీరామచంద్రునీక్షించిసేవించి - చారుశృంగారవాత్సల్య లావణ్య - యౌవనలక్షణ యిందీవరాక్షి. యవ్వనజాప్త కులేంద్రుతో ననియె. బేగడరాగము - ఆదితాళము.

అనియిట్లురామదాసడలుకొనగ।సీతవినిపతికడకేగెనుపనిబూని భక్తవత్సలరామచంద్రనామనవిచేకొమ్మనెను। అనివినవయ్య నీకునేవి న్నవింతునొక్కఘనకార్యమీవేళను-అనుమోదనెల్లరాజ్యముగొనియా డ-పావనముగవేనోళ్ళను। అని॥ దాసపోషణబిరుదాంకసజ్జనులనుగాసి నొంద జేతుర-యేసీమనైనదినేళవంశజులిట్లు మోసముసేయుదుర॥అని॥ కరిమొఱలిడనాడుదురుసుగనేగిమకరిద్రుంచికరిగావవొపరమపావనరా మచెరసాలనున్న-భూసురునేలరక్షింపవో॥ అని ॥ అతిపాపియైన యజా మిళునేలితినతడేమినీ చుట్టమా పతితపావన భద్రాద్రినిలయ రామ॥ పాలింపవిదిదిట్టమా॥ అని॥ భద్రగిరీశుడుభక్తులపాలిటిపారిజాతంబనుచు భద్రాత్ముడైయున్నవాడు రామదాసుపాలించెననుచు॥ అని॥

గీ॥ అనుచువ్రస్తిసకయాజగన్నాయకు।దేవిమరలదేవదేవుమోమునం

దుజూట్కనిలిపి యారాటమునగన।భావమెల్లదెలియపడగననియె॥

ఆహిరిరారిము-చాపుతాళము,

వేరేయోచనలేటికేముమ్మాటికి-వేరేయోచనలేటికే।ఓరామ అపదోద్ధారకుడనుమాటనిజమైన-సీతాద్రిసీతనిబోధించుటచేసాక్షి॥వే॥ ధృవప్రహ్లాదాదులధ్రువముగనేలినది -ధ్రువమైనీతనిదిక్కుజూచుటెసా క్షి॥వె॥దీనజనపాలకులనుమాటస్థిరమైన - మానకయీతనిమన్నించుట యెసాక్షి॥ వే॥ ఆర్తత్రాణపరాయణబిరుదుగోరిన - వినియార్తిపోగది మిననాదరించుటెసాక్షి॥ వే॥ శరణన్నజనులనాక్షణమునబ్రోచెడి - బిరుదులున్ననితనిగాచుటెసాక్షి॥ వె॥ ఘనమైనభద్రనగరమందునగల వేని - దనరగరామదాసునినేలుటయెసాక్షి॥ వె రే॥

యదుకులకాంభోజి రాగము - ఏకతాళము.

నామనవివినువేగ ప్రాణనాథా-రామదాసునివదలించుమి ప్రాణనాథ॥ పాచ్ఛాయనేమ్లేచ్ఛుడుపాణినాథా-తుచ్ఛతుచ్ఛవాక్యము లాడెనయ్యా పాణినాథ॥ నా॥ లక్షపైకముదెమ్మనుచుపాణినాథా - ఎంతోశిక్షచేయుచున్నారయ్యాపాణినాథా ॥ నా॥ శరణన్నరక్షింటెన ప్రాణనాథా శరణాగతబిరుదువహించు ప్రాణనాథ॥ నా॥ నాతురకపైకముచెల్లించను ప్రాణనాథ - ఎంతోత్వరితముగా వేంచేయుడీ ప్రాణనాథ। నా॥ సీతాదేవిపలుకులకు చిత్తమందు - రాములు సంతసించి వెడలె దమ్మునితో ముందు॥ నామన॥

తోహర॥ అనవినిరాముండతిహర్షంబునజనకాత్మజుతోడన్।
గొని తెత్తుముగోపన్ననిపుడుగోల్కొండనుజనిమాతోడన్॥ఇది॥

గీ॥ అనుచు ప్రియురాలినర్మిలినాదరించి।తమ్ముగనుగొనిరమ్ముపోదమ్మటంచు।లక్ష్మణునితోడరాముడాహ్లాదమొప్ప। వేసములసేవకులరీతి వేసిరిట్లు॥

వ. అనియిట్లుసీతామహాదేవిబోధించిసభక్తపరాధీనుండగుభరతాగ్రజుండుదీనత్వంబునవనరుచున్న గోపన్నగారిని చెరసాలకువెలిపఱచునుపాయంబెయ్యదియనిసౌమిత్రితోడ నాలోచించితానీషకుపైకము చెల్లించుటయేమంచిదనినిశ్చయించియన్నయునుదమ్ముడును సేవక వేషాధారులై తరలిరెటువలెననిన. మధ్యమావతిరాగము-రూపకతాళము.

జట్టీలాగూలుదొడిగిరిరామలక్ష్మణులుపట్టుదట్టీలుగట్టిరి-అట్టెరామదాసునిచేపట్టిరక్షింతుమని-గట్టిగదశరథుపట్టిరామలక్ష్మణులు॥జ॥ జల్తారుపాగాలుజుట్టిరి-రాణించుసరిగె శాల్వాలుపయినగప్పిరిలలితమగు తెల్లనంగీలుదొడిగి వేగ-చెలువమమరగ కస్తూరితిలకముదిద్ది వేగ-విల్లునంబులుపట్టిరి నడుమునబాకు-బిల్లాలొడ్డాణముబెట్టిరి - బల్లిదులై ధనమెల్లనుల్ల మలర-భూవల్లభునకునిపుడుచెల్లింతుమని వేగ॥ జ॥ ధనమర వాణాచేసెరి వేగమెబహు-సాధనులై వెడలివచ్చిరి - యొనరగకనులుమూసి తెఱచునంత లోన ఘనుడు తానీషాఅంతఃపురముజొచ్చివచ్చిరి॥ జట్టీ॥

వ. ఇవ్విధంబునరామలక్ష్మణులుసేవక వేషధారులై హైదరబాదులోతానీషాంతఃపురముజొచ్చివచ్చుచుండ చెరసాలయందురామదాసుగారేమిచేయుచున్నారనిన॥

గీ॥ రామవిభుండు నేటిరాత్రిబ్రోవకయున్న। విషముగ్రోలిప్రాణ వితతివిడుతు।ననుచునిశ్చయించి యధికనిశ్చయుండై।విషముగిన్నెనునిచి విబుధవరుడు॥

గీ॥ బడలినిద్రజెందిపడియున్నన త్తరి।పతియునిద్రజెందెనతినిగూడి।స్వప్నమందులేచిసరగునపతితన। పత్నితోడ గొసరంబలికెనిట్లు॥

మోహనరాగము-ఆదితాళము.

కలికియీకలసాంగముగనువినవె, ఓకలికి॥పలుకగనీతోమైపులకలొలుకవెడికలికి॥ అప్పుకలుగువాడెయనిసరామదాసుడు-ఇప్పుడతనికై నేడు - ఇద్దరుగూడిజోడుకప్పముపుచ్చుకొనుడు - తెప్పున మముబంపుడుతెప్పక యొసగుడు తడవులేకరసీదనుచు॥ కలి ॥ రామలక్ష్మణులటవారర్కవంశజులట - రామదాసుపైకదుటరసీదండబంపెనట - రాములనాగుచెల్లించిరటరసీదందిపోయిరట॥ కలి॥ ఏమి కారణముయెఱుగనుఈకలనేమని చెప్పుదునెలనాగయీవింత - ఈమహిమలుఆరాములదిగాబోలుజాము ప్రొద్దున్నది-జయమపజయమెుయెఱుగ॥ కలికి॥

వ॥ ఇవ్విధంబునతనస్వప్నవృత్తాంతంబు తానీషతనభార్యతో జెప్పుచుండుసమయంబున సేవక వేషధారులయిన రామలక్ష్మణులు తానీషాంతఃపురములోనికరిగి భార్యతో గూడ నిద్రించుశృంగారభవనకవాటంబుకరంబులచే-మీాటి ఇట్లనుచున్నారు.

శ్రీరామలక్ష్మణులు జట్టివేషధారులై తానీషాగారికి పైకముచెల్లించుటకు వచ్చుట. గౌళిపంతువరాళిరాగము-ఏకతాళము.

తలుపుతియ్యవయ్యతానీషానీకియ్యెడ పైకమునియ్యవచ్చితయ్యఫాలనేత్రునితుమ్మిపూలబూజించినమేలుదొరవునీవుమేలుకోవయ్యా॥తలు॥ నీలకంఠుని మల్లెపూలనర్చించినమేలుదొరవునీవుమేలుకోవయ్యా॥తలు॥ దీనుడైనరామదాసునిపైనియనూనముగనుకృపజూడువేగమున॥ తలు॥

ద్విపద॥రామలక్ష్మణులంతరయమెుప్పగాను।నేమంబుమీాఅబల్ నేర్పుతోనచటి-పారాలుపంట్రెండు పటుగతిదాటి-దారయు దానును తానీషయున్న - బంగారు శృంగముల్ రంగగు మహలు - సింగములొప్పెడలలోశీఘ్రంబుచొచ్చు - నటువలెజొచ్చి యచ్చట నిల్వగాను తటుకునతానీషతలుపట్టెదెరచి - భార్యసుభద్రంబుగానుండుమనుచు -

కార్యరక్షకులను క్రమమొప్పగాంచి - విల్లునమ్ములుగల వీరపుంగవుల పూర్వపుణ్యంబునపోలుపొంద జూచి- నంతలోపహాయ విభ్రాంతిలో ము ణిగి।రామలక్ష్మణులనిలక్షింపలేక-కామమోహితుడై కావళ మొంది-త బ్బిబ్బునొందుచుతలపోసినిట్లు-ఈయర్ధరాత్రిలో నీమెడలోని - కేయుపా యంబుననే తెంచిరొక్కొ - వీరలెవ్వరొయంచుధీరుండ కొండు -వారిచ క్కదనంబువర్ణించెనిట్లు.

సీసమాలిక॥ వసుధలోజనుల కీపసగలసుందరంబే విలాసంబునే నెందుగాన । కోటిసూర్యులకాంతి కొల్లబెట్టంగగట్టి తేజసంబుగల యట్టి దేహములను ।పూర్ణచంద్రునిబోలిపోలుపొందుసుఖములుసారసంబున సొరుజపురుకన్ను। లలకనుంగవలపై లలిమించుకస్తూరి బొట్టునుపట్టుదు ప్పట్లుపైని । రత్నకుండలకాంతిరంగైన చెక్కిళ్లకంబుకంఠబులు కర ము మెఱయ । వైజయంతి మాల వక్షస్థలముగ్రాల కరములకుఱు చనిండారపుజూప।బంగారుచెరగులబాగొప్పదట్టిలుసింహమధ్యములపై చిందులాడ । ధట్టిలబాహులుతళతళ మెఱయంగ। శాతశరంబులు చేతబ ట్టి । వచ్చియీమహలులో జొచ్చిరీ ధీరులీవీరులఁజూడగా భీతిఅగుబోడ మె ॥ భీకరులువీరలెవ్వరో నాకెఱుంగ। రాకయున్నదటంచును రాజు దలచినేనుచూడంగ వరహాలు నిండియున్న । కారణంబున వారల కనియెనిట్లు ॥ మధ్యమావతిరాగము - అటతాళము

ఏదేశముమీది యెవ్వరుబంపిరియెందుకై వచ్చితిరి॥ నేదమొందక యతిభీతినొందకమాకు - ఖ్యాతిగజెప్పినకాచేముమిమ్మిపుడు ॥ అజుని కై ననలవికాదుయిచటికిరాగాఅర్ధరాత్రియందున - గజసింగములనైన ఖండించు భటులెంతో కావలియుండగగడచివచ్చితిరెట్లు ।ఏ॥ అర్ధమం తయుజూడనాశ్చర్యమాయెను ఈభారమెట్లుదెస్తిరి భద్రదేహములకయిన బలు వైతోచునీయర్ధముమీరెచటనార్జించి తెచ్చితి ॥ఏ॥ మీరూపుమీ సొగసుమీచక్కదనమెన్నలేరు ఈధరయందునమారువేషములగారడి మాయనీ నేరుపుతోబన్నివారనితోచెను ॥ఏ॥ ఇంతరాతిరివేళనీయర్ధమి ప్పుడుయెంతనిపరకాయింప దంతుసేయక రేపంతచెల్లింపుడు అంతదనుక ఖైదులోనుండెమ నెనతడు॥ ఏదేశ॥

వ. ఇటులడిగిన తానీషకుకై తవభటులేమనుచున్నారు.

మోహన రాగము - ఆదితాళము.

భద్రాద్రిపురమున మేము బహుదినములనుండి కాపురము అద్రిజాధిప బ్రహ్మేంద్రాదులకెల్ల భద్రములొసగెడి భవ్యనిధానము ॥ భ ॥ ఇనవంశజులు మేమిద్దరము చాలాదినములనుంచి యున్నాము। అనిశము రామదాసుని యాజ్ఞ చొప్పున - పనులు సేయుచునింటి యొద్దనే యుందుము॥ భ॥ ఖైదు జేసినవార్త దెలసి యిల్లుబయలు దేరి మీ మ్రొగ్గలసి పైకము చెల్లించి భక్తుని యాపద బాపి గొంపోవుడి పనికై వచ్చితిమి॥ భ ॥ భక్తుడయిన రామదాసుని - యెంతో సక్త జేసిరి మంచి మేలని ముక్తినిదా సమహాముక్తి తెలియక యాసక్తిన స్వార్థాపేక్షకై యిటు చేసిరి॥ భ॥ మించి కార్యమేమాయె యెంతో వంచన చేయుటలాయెసంచులన్ని మీరెదురించి రసీదు వ్రాయించి సెలవునిప్పించండీ వేగమె॥ భ॥ రామదాసుని రప్పించుడతి శీఘ్రముతో మాకప్పగించు స్వామియౌ భద్రాద్రి సదయునికనుగొన రామదాసుని గూడి రయమున బోవలె॥ భద్రాద్రి।

వ. అని చెప్పినవిని తానీష ఆతను చెల్లింప వలసిన పైకమును చెల్లించలేదు గనుక చెరసాలనుండి విడిపించమనగా శ్రీరాములేమనుచున్నారు.

వరాళిరాగము - రూపకతాళము.

ఇదిగో రండి పైకము చూడండి-దివిటీలు వేయించండి-తివాసులు పరిపించండి-రవాణకసయికము కన్నులజూచి-రసీదు మాకు వ్రాసి ఇవ్వండి॥ ఇది॥ పంద్రెండేండ్లాయె మీరు బందఖానలోననుంచి-పాపమనక రామదాసుని బాధింపుచున్నారు చాల॥ ఇది॥ పాలనలేని నేరతసమట పాలించుచుండి మీరెప్పుడు-చెల్లీ చెల్లములున్నను ప్రొద్దున చెల్లగట్ట పోయెదముగాని॥ ఇది॥ రామదాసుని తల్లిగంద్రులు రయమున తనయుని కనుగొని తెమ్మన - క్షేమమరసి పోవగ వచ్చితిమి-ఋణమూలన్యము సేయుట తగదిక॥ ఇదిగో॥

వ. అనిన తానీష మీరు ఎవరి జవానులు ఎక్కడ నుండుటయని వారి వృత్తాంతమును విచారింపుచున్నారు.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

ఏ దేశమున నుండువారు-మీరు-ఎందుండి యిటువచ్చినారు॥ త్రోలు తగోదావరియందు మా సలము భద్రాచలమందు॥ ఎవరి జవానులు మీరు-మిమ్మెవరు బంపగ వచ్చినారు॥ దాసజవానులు మేము-రామదాసు

బంపగవచ్చినాము॥ ఏకులమువారుమీరు-మీరిద్దరు నేవరునవారు॥ ఇన వంశమునబుట్టినాము-మేమిద్దరమన్నదమ్ములము॥ ఏమినామముగలవారు-మీ కేమినామముగలవారు॥ రామోజిలక్ష్మజినామం-వహ్వారామానుజమతమువారం॥ ఎన్నిదినములనుండిమీరు-వారి - సన్నిధి కొలువై యున్నారు॥ తాతముత్తాతలు మేము-మూడుతరములనుండియున్నాము॥ ఏమిజీతము నిచ్చెదరు-మీ కేమిజీవనమిచ్చెదరు।సమ్మతిలేక-జీతముప్రసాదానికేకుదిరినాము॥ఎందుకుపంపించినారు,మీ కేమి పనిగవచ్చినారు। సర్కార్కాకి పయికము-మా-చేతబంపగవచ్చినాము॥ అర్థమంతయుదెచ్చినారా-లేక-వ్యర్థముగావచ్చినారా॥ వ్యర్థులము మేము కాము-మీ యర్థమంతయుదెచ్చినాము॥ బైతోబైతోమీరు-మీమాటలు చూడగ వేరు॥ బైతో వారముకాము-మీ బేటికియిటువచ్చినాము । లకులారును దెచ్చినారా-యింకా-శికులోనుండెమన్నారా॥ లకులారునునియ్యగలమూ - మూడు-లకులు మేమియ్యగలము ॥ పంపినపైకము తెండి - యాపైనత మాషచూడండి।పదివేలు తెచ్చినామండీ - యా-పైనమా చేత లేదండి॥ మగురూర్మాటలుమీరు-మాతో మందలించుచున్నారు ॥ మగురూరివారితో మేము-వహ్వా-మాట్లాడువారము కాము॥ధనముమా చేతికయ్యెండి॥ యూ-వెనక ఖైదులోకిపోండి॥ ఖైదులోకి మేముపోము-మీ-ఖజానపైకమిచ్చేము॥ చెల్లింతురాద్రవ్యమంత-ర-శీదునడుగుటవింత ॥ ఉంగరంబు విడెమందు-ను-ప్వొంగుచుదొరదట్టియందు॥ మొహరు జేసి నంగాలోను-జగ - న్మోహనాంగుసంతోషమున॥

వ. ఇవ్విధంబున పయికము చెల్లించినిలుచుచున్న రామలక్ష్మణుల జూచి తానీషవారు తెచ్చినపయికమునుజూచి యాశ్చర్యంబునొంది ఏమి తలంచుచున్నాడనిన. శంకరాభరణరాగము-రూపకతాళము.

ధనముజూచినంత తబ్బిబ్బులాయె తానీషాకును-కనుపిచ్చిగ్రంపకక్కసమాయెశ్రీరామునకును॥ ఆసనమిప్పించ యోచనబుట్టెను తానీషాకును ఆతని-మోసబుచ్చిపోవ యోచనబుట్టెశ్రీరామునకును-పన్నీరుగంధముపుయ్యమనసుబుట్టె తానీషాకును-ఇంతసున్నమైనడీయ మనసు పుట్టకపోయె రామునకును॥ పసిడిశాలువగప్ప విశదముగాదోచె తానీషాకును-ముసిముసినగవుల మాటలాడదోచె రామునకును ॥ పతితపావను

లని మతిలోన దోచెను తానీషాకును-మితిలేనిపుణ్యాత్ముడితడ నితోచె శ్రీరామునకును। రంగుగనిక నై నరశీదునిమ్మనెతానీషాతోను-పొంగుచు నిమిషానరశీదువ్రాసి యిచ్చెరామునకును।ధ॥రాతిరెరశీదు రాముడియ్య దలచెదాసునకును-ఖ్యాతిగానుభద్రగిరిసిరమూరెయి శ్రీరామునకును।ధ।

తోహర॥ రామచంద్రుడార్లకులవరహాల్రయమున మెంచకనిచ్చె।
ప్రేమమీాఱతానీకుసలామని పెంపుగ వెడలిటువచ్చె॥ఇది॥

వ॥ ఇవ్విధంబున భక్తార్తి భజనుండగు శ్రీరాముండు తమ్మునితోడంగూడి తానీషయంతఃపురంబున పైకముచెల్లించి రశీదందిరామదాసునకారశీదు నిచ్చుటకయి తానీషచందంబునరూపంబుదాల్చి చెరసాలకునుద్యోగించు సమయంబున రామదాసుమేల్కానిజాముప్రొద్దుండుటగని యిదివరకు దేవుండు తనకు సాక్షాత్కరించి రక్షింపకపోయెనని నిష్ఠురవాక్యయుక్తంబుగానద్రిజయి ప్రస్తావింపును నిట్టినిర్దయాత్ముండగు నీనామస్మరణంబొనర్చి యెవ్విధంబునం గృతార్థులయిరో ఓరామాయని మొఱలిడుచున్నారు. కల్యాణిరాగం- ధ్రువకతాళం.

ఆదరణలేనినీనామమంత్రము-పఠనముద్రిజపమనిచేసెరారామా॥అదెనీకునామీాదముకమెప్పకయయున్నయది తెలిసి ప్రహ్లాదరరామా॥ ఆద॥ పరమద్రోహివినిన్నుపతితపావనుడని ప్రస్తావముచెప్పిందలచే పరమపావనినీతనడవికంపిన పాపకర్మునకు దయవచ్చునారామా।ఆద। పరబ్రహ్మమనుచు నినుపరమేష్ఠి యేరీతి ప్రస్తుతియొనర్చినమ్మో-పరసతులనకనిలనుభంగపరచినవానివరలక్ష్మియెటుమెచ్చెరామా॥ఆద॥ ఎన్నగా శబరిఎంగిలిభక్షణముచేసినట్టి వ్యభిచారినీవు-నిన్నునమ్మగరాదు - నినుదైవమనరాదు నిజమునామాటరామా॥ ఆద॥ ఆదరణలేనినీనామమంత్రంబనుచునాడితినినుదూరితి - ముద్దుమాటలుగాని మూర్ఖవాదముగాదుమురహరానను కావురామా॥ఆద॥ముద్దుమోమిటుజూపి ముదమెప్పరక్షించుభద్రాద్రిపరిపాలకా-వద్దురాకృపనేలు రామదాసుని మీాద వైరమూచలమూరామా॥

మ॥ అతికారుణ్యుండనీవునిక్కముగనత్యాపన్నుండన్నేనునీ। మతిలోనించుకజాలిబుట్టదికనేదేవుజిలతింటునే।గతియేతోవజరింతునన్య

మెటుగంగాంక్షించి నీపాత్రిపుంజొచ్చితినీచిత్తముఱెట్లు వచ్చిననరే శ్రీభావనారాయణా.

వ, నీవిట్టివాడవయినను నాకు నీకంటె నన్యులులేరుగాన నికనయిన వారెదుట సాక్షాత్కరించి ముచ్చట లాడవయ్యా స్వామీయనుచున్నారు. నాదనామక్రియరాగము-రూపకతాళము.

ముచ్చటైననాడ వేమిరా-కోదండపాణి - ముచ్చటైననాడ వేమిరా॥ ముచ్చటైననాడ వేమిముదముతో మీపాదములు-మఱువక నెల్లప్పుడు నామదిని విడువకదలచెద నేను॥ ము॥ ఎందాక నే వేడుకొందు ఏమి సేయుదు నీ వేళయందు-చెంతకు జేరితినన్ను చేపట్టుమిక మ్రొక్కెదను ॥ ము॥ పంౘడెండేండ్లాయెను నేను బందిఖానాలోనేయుండీ నల్లులుదోమలచేతనలుగుచున్నదీ దేహము॥ ము॥ చైత్రవైశాఖములిపుడు చెప్పతరముగాదె ఎంతో-తహశీలు సేయగ నాకు జామీను నాకెవ్వరు లేరు॥ ము॥ తానీషగారువచ్చితహశీలు చేసెదరు కాసులుపంపించినన్ను-కరుణచే చెరవిడిపించు॥ ము॥ నే నొక్కడను మీకు సుంత నాపై నెనరు లేదు మా తల్లిసీతమ్మకైన మనసపిచెప్ప కెటుపోతివో॥ము॥ ఒంటరిగానున్న నింటి దగ్గర నెవ్వరు లేరు-జంటతో సీతాలక్ష్మణులు వెంట నెకూడియువచ్చి॥ ము॥ వేమారు శ్రీభద్రాచల రామస్వామి మీరిప్పుడు రామదాసుని చెయిపట్టి రక్షించకున్న॥

శా॥ ఏ రాజాలము సేయఁగాఁ దలంచినా వేమోతలంపయినకా।నీరాదీనులసేవనీకుసరిగా నేదో చెగాబోలు నె । నోరూపంబుల సేయునీమహిమ లేనున్నిర్వ్రాము న్నెవి। న్నారాతాతయగారిముద్ర మెటులయినందప్పదన్నట్లుగా।రారా నాకభయప్రదానమియ రారామా మహీజాధిపా॥

వ. రామదాసుగారు సీతారామునింగూర్చి నన్ను రక్షింపకున్న భవత్పితా మాతృకళత్రభాత్రృలకుం దప్పినవాడనగుదునని యాన బెట్టుచున్నారు. పున్నాగవరాళిరాగము - ఆదితాళము.

రక్షించుదీనుని రామ రామ నీరమణితోడు నన్ను- రక్షింపకున్నను మీతండ్రి దశరథరాజుతోడు॥ ర॥ అరుదుమీర గవిభీషణుని బ్రోచితివల్ల నాడు-అట్లు-కరుణింపకున్నను మీతల్లి కౌసల్యా దేవితోడు॥ ర॥ గిరికొన్న ప్రేమ సుగ్రీవుని బ్రోచితివల్లనాడు - అట్లుసిరులియ్యకున్న మీకులగురువు

వసిష్ఠుతోడు॥ రక్షిం॥ అలికులవేణియహల్యశాపము బాపి తల్లనాడు-అ
ల్లికలుషములన్నియు బాపకున్న లక్ష్మణునితోడు॥ ర॥ పాపాత్ముడైన
యక్రూరునిబోలి చితివల్లనాడు-అల్లు - నెపము లెంచక కృపజూడకున్న
మీయింటితోడు॥ ర॥ వదలకనీమీద నేడానలు పెట్టవలసె నేడు-భద్రా
చలరామదాసుని యేలకున్న నీపాదములతోడు॥ రక్షిం॥

మ॥ కరినేలిందిహుళక్కి-క్రొపదికికోక నిచ్చి ఇచ్చిందిగబ్బర
కాకాసురుంగనిం గటాక్షమున చేపట్టింగ బద్ధంబహో । శరణన్నం బగ
వానితమ్మునికి రాజ్యం బిచ్చుటల్లల్లయి । త్తరెనన్నేలిననిక్క మీకథల
నంతా భావనారాయణా॥

వ॥ అని యివ్విధంబునం దూరి లోక నాథుం డగు సీతా
నాథుండు రక్షింపకయున్న మిక్కిలి పగచి భక్తుండుగావునతన్నుం దె
లియక యజ్ఞానకృతంబున స్వామినిదూరితినీయపరాధంబు సహించి
రక్షింపుమని కీర్తింపుచున్నారు. కాంభోజిరాగము - అటతాళము.

ఆస బెట్టితినని యాయాసపడవద్దు రామ - నా - పామరత్వము
చేతబతిమాలుకొని యెద - రామ॥ ఆన॥ తామసించకనన్ను దయతో
డకృపజూడు - రామ-తడయకమీతల్లితండ్రి యానదీరె-రామ॥ ఆన॥
సేవకునిగ జేసిచేపట్టిరక్షించు-రామ - చెలువుగసీతాదేవియానదీరె -
రామ॥ ఆన॥ కోరికెదయచేసి కొదవలు దీర్చుమో-రామ-కోమకొప్ప
మీకులగురువానయుదీరె-రామ॥ ఆన॥ నెనరుంచినామీదనిరతము బ్రో
వుము-రామచంద్రా-వినయముగా సౌమిత్రియానదీరె - రామ॥ ఆన॥
వేడుకమీఱగ వేగరక్షింపుమో రామచంద్రా - జోడుగ భరతశత్రు
ఘ్నులానదీరె-రామ॥ ఆన॥ జంటగమీ వెంటబంటుగ నేలుము-రామ
చంద్రా-తంటలేల మీయింటియానదీరె-రామ ॥ ఆన ॥ ఆదరింపుము
నన్ను అడివేకి దాసుడ రామచంద్రా - నాదేలరామదాసుని బ్రోవు
మికను శ్రీరామచంద్రా॥ ఆన॥

వ. ఇవ్విధంబున యానదీర్చి విషంబుగొని జీవంబు విడచిహరి
జెందెద నెన్నిదినంబులున్నను మరణంబునిత్యంబగుటం జేసి నీరీతిగ నేల
కాలంబుగడపవలయునని ధృఢనిశ్చయుండయి శరీర పరిత్యాగంబునకు

ముందు నారాముని హృదయస్థునించేసి సమస్తోపచారంబులంబూజిం చెదంగాకయని మానసనియమము చేయుచున్నారు॥

ధన్యాసిరాగము - అటతాళము.

రామరామశ్రీరామరామాయనరాదా-మనస-కామితఫలదుండగుశ్రీ సీతాకాంతునిగనరాదా-మనస॥ రామ॥ సలలితముగరఘువరునకుసింహా సనమీయగరాదా-మనస-నలినభవాభవపరివేష్టితుధ్యానము సేయగ రాదా-మనస-బలుడౌరాముని రమ్మని యావాహనసేయగరాదామనస। వెలయగపాద్యముశ్రీభద్రాచల విభునకీయగరాదా-మనస॥ రా॥ ఆది త్యార్చితుడగురామునకీ యర్ఘ్యంబీయగరాదా-మనస। వేదవేద్యునకు నాచమనంబును వేగసీయగరాదా-మనస-నాద సుధాపున కర్థిమెయిని స్నానమొనర్పగరాదా-మనస।పాదార్చితభూనిభునకమృత వస్త్రిములీ యగరాదా - మనస॥ రామ॥ భూతనయాధిపునకునీయుపవీతంబీయగ రాదా-మనస - ఖ్యాతిగదశరథసుతునకుమేల్ శ్రీగంధంబీయగరాదా మనస - కేతకుసుమములు జాజులునర్పణ చేసెదమనరాదా-మనస - శ్రీతులసీదళములుగొనియాశ్రితపోషునకీరాదా - మనస॥ రామ॥ కపిల ఘృతంబున ధూపదీపములుగావింపగరాదా-మనస-నృపసత్తమునకుదీ పారాధనవిపు డియ్యగరాదా-మనస।తపసులపాలిటివానికినైవేద్యముసే యగరాదామనస॥రా॥నృత్తగీతవాద్యమ్మునవాతనిత్యస్తిసేయగరాదా- మనస-చిత్తజజనకుని మత్తతలేకను-హత్తియుండగరాదా-మనస - మొ త్తనిశయ్యయుమేలగుదిండ్లనుమెప్పగనీరాదా - మనస-ఎత్తరినైనను మరువకశ్రీహరిభక్తినలుపరాదా-మనస॥రామ॥ రాముడుకొలువైయుం డెడివేళపరాకుచెప్పరాదా-మనస-రామునినామము నేమరకెప్పుడు వే మరుతలచగరాద - మనస - రామరఘురామణిశ్రీసీతాహృత్కామిత యనరాదా - మనస - శ్రీమద్భద్రాచలధామశ్రీరామ్మరామయనరా దామనసా॥ రామ॥

ఉ॥ శ్రీరఘుకులాశ్రితావనవిశేషవినోదములాగమాంతసమ్మోద ములబ్జబాద్యమరముఖ్యమనః కమలార్చనాంతరాహ్లాదములాత్తరక్షణ మహత్త్వపటుత్వసమస్తశిష్టకష్టోదముతాదలంపు మనసా హరిపాదము లాశ్రయింపుమా॥

వ. ఇవ్విధంబున మానసనియమంబుచేసి రామదాసుగారు మానసపూజసేయుచున్నారు॥

కాంభోజిరాగము - జంపెతాళము.

సకలేంద్రియములార యిపుడు సమయముగాదు సద్దుసేయకయుండరే ప్రకటముగ నా యింటపండుగై జానకీపతి పూజసేయు వేళమీరు॥స॥ నిరతమును పదునాల్గు భువనములు కుక్షిలో నిర్వహించెడి స్వామినీ ఇరవుగను నాహృదయ కమలకర్ణికమధ్యమున భక్తినుంచుకొనియు - శరణాగతత్రాణబిరుదుగలిగినతండ్రి కరుణించుమని వేడుచు - నరసింహదేవునకు నేనుపంచామృతస్నానమొనరించు వేళ మీరు॥ సక॥ తళుకుతళుకున ముద్దుగులుకు జిగికుందనంపునిలువుటంగియు దొడిగి సే - నలరుసుమగుమపరిమళించు వనమాలికాహారము మెడను వేసి - లలితకౌస్తుభముఖ్య దివ్యరత్నముల చొక్కపుతాళి మెడను వేసి - అలఘయాపరవిగ్రహునకు భుజకీర్తులను హరికి సవరించు వేళమీరు॥ సక॥ పదియారువన్నె బంగరు శాలువదట్టికట్టి విదియచంద్రుని గేరు - నుదుటకస్తూరి నామమును దిద్ది తామరల సమమౌ మృదుపదములందు - కదిసి మువ్వలు పాగసరములం దెలు ఘల్లుమన పొంకముగనునుంచి అచట వడ్డాణములు మొలనూల్ ఘంటలు - హరికిసవరించు వేళమీరు॥ సక॥ కౌమోదకీశంఖచక్రనందక శార్ఙ్గకార్ముకాంచిత కరముల శ్రీమించు కనకంపు హురుగమంచిముత్యాలచికిడికడియములమర్చి - క్షేమచక్కని వ్రేళ్ళ ముద్దుటుంగరములను ప్రియమొప్ప వీనులందు - మామనోహరునకు వజ్రములమకరకుండలములమరించు వేళమీరు॥ సక॥ శిరమునను శతకోటిసూర్యులనుమించు భాసుర కిరీటము ధరించి - హరిపాదకమలములకును మంచిస్వర్ణంపు పువ్వులును పూజచేసి - యుక్తదూపదీపనైవేద్యతాంబూలాది సకలోపచారమొసగి వరభద్రాద్రీశునకు రామదాసుండు సాష్టాంగ మొనరించు వేళమీరు॥ సక॥

వ. ఇవ్విధంబున దేహేంద్రియ ప్రపంచంబులమఱచి తన్మయత్వంబున రామదాసుగారు మానసపూజ గావించుచుండ చెరసాలకు వచ్చి శ్రీరామలక్ష్మణులు రామదాసుని జూచుట యెటులనెను.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

రామదాసునిజూచిరి రామలక్ష్మణులు॥ రామ॥ రామలక్ష్మణులు రాజకుమారకులు తామేమొసగియుదయతో రాగా॥ రామ॥ పరమభక్తుని చరణయుగ్మమున - బరువుగ వేసినయినుపసంకెళ్ళను-ఇనుపదిట్టవేళ్ళను బెరిగినగోళ్ళను వెరవుగనాతనిశిరము వెంట్రుకలు మురిజడలనుబడికరమున సూత్రము పొరలినగాత్రముచెరలో డగ్గర-గరళముంచుకొని హరి హరి యంచును, ఎఱుకలేక యాధరపవళించిన॥ రామ॥ అన్నమమ్ము లాపన్న రక్షకులు, పన్నగానుగోపన్నయున్నతీర్లన్నియునుమదిగనికన్నులనీరిడి-అన్నలక్ష్మణాతిన్నగలోవల-విన్నవుపునజనిగిన్నె విషమునుమన్నన గలసియుకన్నుమొరగి రాపన్నయనిన యాపన్నగాంశయుడు - గ్రన్నన జేయగజెన్నలరుచుహరి॥ రామ॥ గిరినిభమగుకరి మురియుచు సరసికి సరగునజనిజలమరుదుగదాగియు - తిరిగెడు కరిమకరిని గనిచరణము, దురుసుగనొడిసినకరికరినొందుచు - కరిహరిహరియని పరిపరివిధముల-మొఱలిడవిని కరమరుదుగసరగుననరిగిమకరిసంహార మొనరించియు - నరమరలేకయె కరినేలినహరి॥ రామ॥ ధరసుగ్రీవుడుమాయవాలికితా, వెఱచివేగతన పురమువిడచి పలుమరుగుగానతడు తిరుగగానపుడు-సరగున నాతని వెఱువకుమనిజని-హరిహయపుత్రుని హరిమార్చియునా - హరి రాజ్యంబునుకరుణనొసగియు- త్తరినిగాచి నటు పురగేసుండౌ - వరలక్ష్మణుడును హరిగోపాలుడు॥ రామ॥

తోహర॥ గజపతిబ్రోచినఘనుడగురఘుపతిగరళపుగిన్నెను వేగ॥ నిజదాసునికది తెలియకముందుగ। నిలపయిదోసెను బాగా॥ ఇ॥రశీదు చేకొని తానిషచందము రాముడు వేషముదాల్చె। వశీకృతుడౌగోపనను న్నబందిఖానకడనిలిచె॥ ఇది॥ రామలక్ష్మణులు గోపనభక్తికి రయమున మెచ్చిరి వేగ॥ ప్రేమనురామదాసాయనియెడిపేరిడిపిలిచిరి బాగా॥ ఇది॥ రామదాసమీబాకిపయికము రానాయెనునిదివినుము। ప్రేమతోనిచ్చెదనిపుడు రసీదునుప్రియముతోడచేకొనుమ ॥ ఇది ॥ ఇటుప్రియవచనముచెప్పి రసీదునునిచ్చె రామదాసునకు । పటుతరముగనా రామలక్ష్మణులు పయనమైరి శెలవునకు॥ఇది ॥ ఈతీరంతర్ధా

నము కాగానిట్లని గోపనయెంచెన్ । శ్రీ తేశుడు చేసిన కార్యంబని చిత్తమందు ధ్యానించెన్॥ ఇది॥

వ. ఇవ్విధంబున భక్తవత్సలుండగు శ్రీరామచంద్రుండు లక్ష్మణసహితుండై నిజదాసుండగు గోపన్నయొక్క శ్రమము నివారణమగుటకుం దగినకృత్యంబు లొనర్చి యంతర్హితులయిన మీఁద రామదాసుగారి యమానుషకృత్యంబులొనర్చుటకు నీకంటె సమర్థులెవ్వరును లేరు. నీమాయ యిట్టిదని తెలిసి వర్ణించుటకు బ్రహ్మేంద్రాదులకుం దరంబుగాదు. నేనెంతవాఁడను కాబట్టి నన్ను జడుండనివిడనాడక కాపాడుము సీతానాయకా యని వినుతిసేయుచున్నారు.

కల్యాణిరాగము – రూపకతాళము.

ఏమయ్యరామ బ్రహ్మేంద్రాదులకునైన – నీమాయ దెలియవశమా–కామారివినుతగుణధామకువలయధళ – శ్యామానను గన్నతండ్రి రామా – సుతుఁడనుచు దశరథుడు హితుఁడనుచు సుగ్రీవుఁడతి బలుండనుచు కపులు క్షితినాథుఁడనుచు భూపతులు కొలిచిరిగాని పతితపావడనుచు మతి దెలియలేరయిరి॥ ఏమయ్యా॥ చెలికాఁడనుచు పాండవులు విరోధివటంచు నలజరాసంధాదులు – కలవాడవని కుచేలుండు నెంచిరి గాని జలజాక్షుఁడని నిన్ను సేవింపలేరయిరి॥ ఏమయ్యా॥ నరుడవనీ నహలుతమదొరవనుచు యాదవులు వరుడనుచు గోపసతులు – కరివరద భద్రాద్రిపురనిలయ రామదాస పరమాత్ముఁడని నిన్ను భావింపలేరయిరి॥ ఏ॥

చ. హరునకు నవ్విభీషణున కద్రిజకుం దివమంత్రరాజమై
కరికినహల్యకున్ ద్రుపదకన్యకునార్తి హరించుచుట్టమై
పరగిన యట్టినీపతిత పావననామము నాదుజిహ్వపై
తరముగ మండజేయగదె దాశరథీ కరుణాపయోనిధీ,

వ ఇవ్విధంబున రామదాసుగారు శ్రీరాముని మహిమను వర్ణనంబు సేయుచు తన్మయత్వంబుననుండునప్పుడు.

ద్విపద. అంతటతానీసా యదరిపడిలేచి – చింత గూర్చినమది సేదదేర్చుచును పుష్పబోణిని జూచి పోలతిరో వినుము – ఎవ్వరో వచ్చిన జెలుగలేనైతి – నేటిగయుండితినేని యిప్పుడేవారి – చరణాంబుజంబులు సరగునబట్టి । కరమర్థిఁబూజించి కరుణవడయుదును । పరమాత్ములని నేను భావింపలేదు । మనుజులలోన నామహాత్ములరయ లోకపాలకులిట్లు లోలతగాను, వైకుంఠమందుండి వచ్చిరి నేడు, తాళుడంచన నైతి

తనరగానిపుడు, వేళగాదనసైతి, వెంగళినయితిర్రాసిచ్చెదర. దోసాఘులార, వాసి మీరగ దెల్లవాఅగా ననుచు, ననసైతినేజాల నపరాధిసైతి, నను నేమనందునో నలి నాయతాక్షి. వ. అని మరిన్నేమనుచున్నాడు

కన్నడరాగము - ఏకతాళము.

కలనిజమాయనే-ఓకలికిరో వినవే-కలనిజమాయినే॥ కలనిజ॥చూపుపశాలుపేసాగసైనదాతులే-రేపునరారేమోరా మహాత్ములే॥ కల॥ నామదిలోననరులనగారే ఈమహిలోనెనెఱుగనివారే॥ కల॥ పురుషులుచూడగపురాణపురుషులే - మర్యాదలేదేమహానుభావులే॥ కల॥ దాసజనానులే జాతికబీరులే - వాసవవినుతులే వారిజనేత్రులే॥ కల॥ భద్రాద్రి వాసులే భవ్యయశోద్భాసులే - భద్రాద్రిరామదాసపాలిత చిద్విలాసులే॥ కల॥ ఆనందబయిరవిరాగము - ఆదితాళము.

తెలియకనేమోసపోతిని-దేవదేవుడని తెలియనైతిని - నలినాక్షివినవె కేవలముగుశ్రీభద్రా-చలధాములయిన,శ్రీరామలక్ష్మణులు-నిశ్చలముగవివరింపనైతినిచాల-నిశిజోద్వారమందున - తలుపుగొట్టుచుబిల్వగ సామాన్యులనినేనెంచుకొంటిని॥ తెలి॥ రక్షించుమని వేడనయితిని - గ్రవ్యాపేక్షగలిగినవాడనైతిని - తక్షణమున వారార్లలవరహాల్ని - ర్లక్ష్యముగనొసగినసాక్షాత్కారులను పక్షమున కరుణాకటాక్ష వీక్షణాలంకారదానవ-శిక్షసజ్జనపక్షభువనరక్షకననురక్షించుమనినే॥ తెలి॥కనకాసనమియ్యనైతిని-కస్తూరిగంధముబూయనైతిని - ధనముజూచిమోహమునతబ్బిబ్బైతిని-మనమునతడాదిదేవుడనుచుభక్తివినయపూర్వకముగబాగడుచు-వేగమునశ్రీపాదపద్మము నెనరుమీరగపట్టుకొనిక - న్నీలుకొమ్మనీయడుగనయితిని॥ తెలి॥ పసిడిశాలువగప్పనైతిని-మంచి నన్నీరునేజిల్కనైతిని॥ తెలి॥ విశదముగాలంకవేగమె కృపతోను-దశకంఠానుజునకు మసలకనొసగియు-శశిముఖిసీతతో భద్రాచలమున-వసియించి వేడుకవసుధలోపలరామదాసునిబోసగనేలిన రామచంద్రుని॥ తె॥

వ. తానీషాగారు గోపన్నగారిని చెఱవిడిపించి సన్మానించుట.

తోహర॥ అనితనపతితోతహతహపొంగుచునపుడె తెల్లవారగను। గొని తెమ్మనెవారామదాసునికొలువునకతిరయముగను॥ ఇది ॥ ఆమాటలువిని యతిరయంబునను నక్కనమాదన్నగారు। రామదాసునిదగ్గర

బోయియురయమున సనిల్లన్నారు॥ ఇది॥ ఇరవ్రగనికై రామలక్ష్మణులే ఈగోల్కొండకువచ్చి । ఆయలకుల పైకము సరిగా నరసోకరఁ చెల్లించి। ఇది। రశీదంపుకొనివెళ్ళిపో॥ రటరాత్రి వేళనాగు। వినయముగామిమ్ముల డన్నానను వేగము తానీషగా॥ ఇది। అని యుపుల్పుచు కాళ్ళగొలుసులను శిరయమునకీయుంచి । కనకపుస్లకింగొనిడిడచ్చిరి । కడుసంభ్రమమునమించి। ఇది। కొలువుప్రానతానిష గొబ్బునను గోపన్ననుదాకాచెక్ । నిలచియుంచిన చరిత్రమ్మున లాముని సీవెధన్యుడని మెచ్చెక్॥

వ. ఇట్లు కొలువుప్రకూటంబునకు వచ్చిన గోపన్నగారికి తగిన మర్యాదలుచేసి తానుసర్కారుపైకము చెల్లించినందుకై వారికియ్య వలసిన రశీదా రాత్రికాలంబున రామదేవునిచేత నిచ్చియుండియు విస్మృతి నొంది రశీదు తీసుకొనుటకయి రామదాసుగారిని వేడుకొనుచున్నారు. సౌరాష్ట్రరాగము - ఆదితాళము

రామదాసుగారూరండీ రశీదంపుకొండీ ప్రేమమీర శ్రీరామలక్ష్మణులు తామే ధనమంతయు చెల్లించిరి। రామ। ఎంతపుణ్యముకానీ ఈ శ్రమనెల్లసహించితివో-ఇంత వాడవని యెఱుగక చేసితి చింతయుంచకుము పరమదయాళో॥ రామ। తప్పులెన్నకోకు యికమీయప్పు దీరెనూకు- కుప్పబోసిధనమప్పగింపక యెప్పుపాటునను జెప్పకపోయిరి। రామ। నాన నైతిమున్ను ఇంతటిఘనుడవనుచునిన్ను-నానుదలము కృప మనంబో నుంచిన। న్నానము గాననునుఱువక గర్వము రామ తారకజాతిగనుక నేనుతుచ్ఛబుద్ధినయితి-నరహరిభక్తుడవనినినుదెలియక పరిపరి విధముల బాధలపఱచితి॥ రామ। రామదాసువనుచు తెలియక రవ్వచేసినాడ - ప్రేమభద్రగిరి ధాముల యిన శ్రీ-రామలక్ష్మణుల కేమిక బాకీమూ। రామ।

తోహరా॥ రామదాసవసనంజనసేయక కచ్చుబున్నట్టివేను సీవుమోము శ్రీరాములవారిని యాక్షించి సేవయను॥ ఇది॥ అనియిట్లు తానీషా రామదాసునిజూచి శయరుగ ప్రార్థింపగా॥ వినుధన్యుడవనుచు తానీషకు నవ్వుచు దాసుడు చెప్పెను॥ ఇది॥

వ. అని యిట్లు విధంబున రాజు తానాపూర్వకంబుగా విన్నవించుచున్న తానీషం జూచి గోపన్నగారిట్లనుచున్నారు.

నాదనామక్రియరాగము - రూపకతాళము.

ధన్యుడవు తానీషా నీవు - నన్ను - గన్నయ్య పాదములు కనులగన్నావు ॥ ధన్యుడవు। నిన్నటిరాతిరివారు, వచ్చి, యెన్నముచ్చటలాడియే మేమన్నారు - యెన్నని వేడినరారు - నీవుపుణ్యమూర్తివిగనుక పొడచూపినారు॥ ధన్యుడవు॥ తానీషా - ధన్యుడవు గోపన్ననీవు మాదాశరథికి నిజదాసుడైనావు - సామాన్యుడని యెంచుకొంటి - శ్రీరామచంద్రులసేవ మీవల్లగంటి - ప్రేమతో సేవించుకొంటి, నేనుపామరుడం మిమ్ము బాధించుచుంటి ॥ ధన్యుడవు ॥ గోపన్న - ఏమిపూజలు చేసినారో మాస్వామిభద్రగిరిధాములమీరు - ప్రేమతో సేవించినారు - శ్రీరాముల కృపగల్గిరలక్ష్మీతీరు॥ ధన్యు॥ తానీషా పైకముదీసుకపొండి భద్రాచల రామదాసులము పట్టమేలండి - అయినదెల్ల వేడుకొండి - మీరు అనుదినము రాములనర్చించండి। ధన్యుడవు॥ గోపన్న॥ ఏటిమాటలుఃలికెదరు నాకేటికిరాజ్యమాయిలలోనే మీరు మేటిజన్మమెత్తినారు - మీసాటి వారలె ఈజగంబున లేరు ॥ ధన్యుడవు॥ తానీషా భద్రాచలముచెప్పకిని రామభద్రునకిచ్చితి బాగుగావినుమిముద్రనిసానిల్ చేకొనుమీ శ్రీభద్రాద్రివరరామదాసుడనునేలుసుమీ॥ధ॥ వ. అనిసరామదాసుగారి క్షేమనుచున్నారు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

దరిశనమాయెను శ్రీరాములవారి దరిశనమాయెను॥దరిశనమాయెనుధన్యుడనయితిని యురమునందు సిరికారయుచున్నవాని॥ దరిశ భులకుయోగిప్రభులకునైనను - అభిముఖుడయి యాదరసము జూపనివాని॥ దరి॥ కండక్రొవ్వనతనుమఱచువాని తెలంచెదనని కోదండమెత్తినవాని। ద॥ పరమభక్తులకిలసిరు లొసగెదనని కరమునదానకంకణముగట్టినవాని॥ ద॥ స్థిరముగభద్రాచలరామదాసునియరసిబ్రోచెదనని బిరుదుదాల్చినవాని॥ ద॥

వ. అనినవిని తానీషా రామదాసు గారితో నేమనుచున్నారు.

తోహర. ఎంతో దుడుకుల కట్టిరి మిమ్ము క్షమింపుమని కృపను । వంగుగ రాములు తెచ్చిన వరహాల్ పసిగను దొమ్మనెను॥ఇది ॥ భద్రాచలమును నెప్పుడు నిచ్చిన బాగుగాను రాస్యము గాను । ముద్రనిశానితో ఇస్తాంచేకొనుముగమూకె చెల్ జీయు నెను। ఇ। తానీషా చెప్పిన

మాటలువిని యాతఁడు రామదాసుండనెను। మానముతో మముఁ బ్రోవఁ బంపిన దేమాకదిలక్షలనెను॥ ఇది॥ ఇచ్చినమాన్యము వరహాలన్నియు నింపుగ రఘుపతికనెను। నిశ్చలభక్తిగ రాముల మనువకనీవు ధన్యుఁడని చనెను।

వ. ఇట్లు తానీషాగారు రామదాసుగారికి అనేకపఫలంబులొసంగి రామలక్ష్మణులు తమకు చెల్లించినయాఱులక్షలవరహాలును విశేషవస్త్రాభరణంబులొసంగి పంపుచు కొని పరివారజనంబులతో భద్రాచలంబునకుఁ బోవుచు రామకీర్తనంబు చేయుచున్నారు.

శా॥ శ్రీరామా రఘునందనా రఘుపతీ సీతామనోనాయకా। కారుణ్యాశ్రయ జానకీహస్తవరదా కాకుత్స్థవంశోద్భవా। దారిద్ర్యాంధతమిస్రతారహరణా ప్రత్యక్షభానూదయా। రారా నామదిలోఁ బ్రవేశింపరా ప్రేమతో ॥

నాగనామక్రియరాగము—ఆదితాళము.

నినుసమ్మియున్నవాఁడరా—శ్రీరామా, నినునమ్మియున్నవాఁడ ననుఁ గాచి వేడనీకమన్నన కోపించి పాలింపవే ఓరామా. నిను। బతిమాలిప్రతిమ గాను కొంతగాని ఇంతైన సుఖము వెతబొందఁగజాలనేఁటి॥ నిను। మానము విడచి కసుమాలపుపొట్టకొఱకై నరాధములవెంబడింతునే॥ నిను। సతతము రక్షించుచుతుంతసీకున్నప్పుడు మది చంచలింపనేటికేఁటి॥ నిను॥ సతతము శ్రీభద్రాద్రిస్వామి శ్రీరామదాసపతివై నన్నాదరింపవే ఓరామా। నిను।

సీ. సకలభూతవ్రాతసంఘవిధ్వంసంబు రామతారకమంత్రరాజమరయ సకలరక్షోవీరజాలనిర్మూలంబు రామతారకమంత్రరాజమరయ। సకలపురాణాది సన్నుతతత్త్వంబు రామతారకమంత్రరాజమరయ సకలవేదామ్నాయసారసంగ్రహవేది రామతారకమంత్రరాజమరయ॥ గీ॥ సకలమునిజనచిత్తాబ్జసాక్షిగాంగ। మైన శ్రీరామనామంబు ననుదినంబు స్మరణ గావింపగల్గును సత్ఫలంబు। రామ తారకదశరథరాజతనయ.

వ. ఇవ్విధంబున రామదాసుగారు మార్గముపట్టి పోవుచుండ కొంత దూరంబున భద్రాచలగోపురంబు దృగ్గోచరంబగుటయు సంతసంబున నిట్లని వర్ణించుచున్నారు.

ఆనందభైరవి రాగము - రూపకతాళము.

కలియుగవైకుంఠము - భద్రాచల - నిలయము సేవింతము— అలివేణులార మీరానందముగ వేగ విలసిత ముంగిట్ల వేడుక జూడరే।కలి॥ కాంచనసౌధములు వానికి కెంపులమించిన దూలములు - వజ్రములు చెక్కించిన స్తంభములు - పగడముల విభ్రమించు ద్వారములు, అంచ యానమతియెంచలేనుగదె మంచిపచ్చలుగూర్పించిన వాకిండ్లు।కలి॥ బంగారుగోపురములు కోటివెలలు వెలుంగు మాణిక్యములు—శేరిమృదంగాది

వాద్యములుభాగవతుల సంగీతకీర్తనలు - రంగయినకల్యాణ రత్నమంటపములు శృంగారమేమని చెలియ వర్ణింపను॥ కలి॥ తీరయిన పురవీధులు సొగసైన కోనేటిసోపానములు - సకలఫలతరువులు ఉపవనములు అందాలబుషి గంధర్వనివాసములు - పరసి ఖ్యాతిగనవె సరిలేని గోదావరి స్నానమున సంపత్కారమైయొప్పినది॥ కలి॥ చక్కని స్త్రీపురుషులు పట్టణమందు పిక్కటిలగ వింతలుబాహ్మణులు చక్కవతో పూజలు వేదశాస్త్రతార్కికవైష్ణవులు - గ్రక్కున నవాబకన్నులజూచిన - నెక్కువయిన పుణ్యమేమని దెల్పుదు॥ కలి॥ వామాంకులాడగను సీతనుగూడి హేమపీఠమునందును - పూర్ణకళలు మోమున వెలుగగను - పరివారములు ప్రేమతోగొలువగను ప్రేమచే భద్రాద్రి రామదాసునేలు స్వామి శ్రీకోదండరామునివాసము॥ కలి॥

వ. ఇవ్విధంబున స్తుతియింపుచు మార్గమునుబట్టి పోవుచుండ గొండఱు చోరులీతండు హైదరాబాదు తానీషవద్దనుండు శ్రీరాముల కైంకర్యంబునకై విశేషద్రవ్యంబు గొనిపోవుచున్నవాడని యూహించు తఱి రామదాసుగారుచోరులువచ్చిననది మెఱిగి తంబుర చిటితాళంబుల ధరియించి రాముఁడేదైవంబని నమ్మియున్నవాఁడగాన నీచోరులచే నాపద రాకుండఁగ నను నీస్థలంబునకు జేర్చుమని రామ సంకీర్తనంబు చేయుచున్నారు. నాదనామక్రియ రాగము - ఏకతాళము.

పాహిరామప్రభో పాహిరామప్రభో -
పాహిభద్రాద్రివైదేహిరామప్రభో।

శ్రీమన్మహాగుణస్తోమాభిరామ మీ-రామకీర్తనలు వర్ణింతురామప్రభో॥
సుందరాకారమన్మందిరోద్ధారసీ-తేందిరా సంయుతానంద ॥రామప్రభో॥
ఇందిరా హృదయారవిందాదిరూఢా-ఇందిరాకార ఆనందరామప్రభో।
ఎందునేజూడమీ సుందరానందముల్-కందునో కన్నులింపొందరామ।
పుణ్యచారిత్రలావణ్యకారుణ్యగాం-భీర్యదాక్షిణ్యశ్రీరామచంద్రప్రభో॥
కందర్పజనక నాయందురంజిలిసదా - నందమందవై రాజలందు రామ॥
వింటుగాజెవులకు నింపుగానీకథల్-కంటిగామిమ్ము నింపొందరామ॥
వందనము జేసిమునులందరకును ఘనులైరి - సింతలైపట్టిగోవింద రామ॥

నిత్యమై సత్యమై నిర్మలంబైనయా - దిత్యవంశోత్తరంబైన రామ॥
సేవ్యమై మోక్షఫలప్రాప్యమై సజ్జనుల । శ్రావ్యమై యుండునో దివ్య రామచంద్ర।
గట్టిగా నీవు రక్ష పట్టగ విహితమా - పట్టమున్ముంచేపట్ట రామచంద్ర।
దిట్టయగు తాటకను గొట్టి వేగమే గాధి - పట్టి యాగము గాచినట్టి రామ।
చుట్టుకొను కొంగు డట్టహాసము సేయ - పట్టికోని తలనెక్కినట్టి రామ।
సంతతము నన్ను రక్షింతువని నమ్మితి - నెమ్మంటివనో జానకీకాంత రా॥
పంతమున నిమీపాద చింతనము సేయగా - వంతలన్నియు పోను సుంతె రా॥
వింతగాదయ్య నేనింతనాటనుండిగా - పంతమున నిమ్ము ధ్యానింతు రా॥
శాంతమూర్తి విరహూకాంత సుందవనిచాల। సంతసంబున నన్ను నేలు రా॥
అక్షయంబైన నీకక్షి లోకముల - రక్షించితివి లక్ష్మీపతి। రామ॥
దంతివత్సల భక్తచింతామణి విశ్వ - మంతయును నీవు రక్షింతువు రామ॥
పక్షివాహన శత్రుపక్షనాశన నన్ను - రక్షించు మోక్షప్రదాత రామ॥
రక్షించు సజ్జనుల శిక్షించు దుర్జనుల - వీక్షించుము ముపేక్షించ రామ॥
రక్షకుడవై జగద్రక్షకము సేయగా - రాక్షసుల శిక్షించినావు రామ॥
లక్ష్మీకటాక్షవీక్షణసుధావృష్టిమా - కక్షయంబుగ గటాక్షించు రా॥
రావయా యభయంబులీవ మాస్వామి నా - నీవమాగతి దేవరాయ ప॥
కావు కావుమటంచు కాకాసురుడు రాగా - కాచి రక్షించినావయ్య రా॥
దేవదేవోత్తమా దేవేంద్రసన్నుతా - కావవే నన్ను శ్రీరామచంద్ర ప్ర।
భావజజనక నా బాధలన్నియు మాన్పి - ఏవిధంబున నైన నేలు రామ।
శ్రీవైష్ణవుల పాలి చింతామణివి చాల - సేవగైకొను కరుణ సేయు రామచంద్ర॥
భావమున నిమ్ము భక్తి సేవించు జనులకు - కైవల్యమొసగు శ్రీరామ॥
గోపాలబాలురను గూడి యావుల మేపి - యాపగోద్ధారకుడవైన రామ।
నాపాలి శ్రీరామభూపాలక నన్ను - కాపాడవయ్య గోపాల రామచంద్ర॥
సారపరాక్రమ శౌర్యవిస్తారవరసుందరా - కారసద్భక్తమందార రామచంద్ర॥
శరణాగతత్రాణ బిరుదాంకితంబైన వరమునా కొసగు మేమరక రామ॥
శ్రీరామ నామమే శిష్టమంత్రము నారె - తారకమునది జగదాదివె రామ॥
శ్రీరామ నీ నామచింతనామృతపాన - సారమే నాకమతిగోరు రామ॥
చేరి మీపాదపద్మారాధనము సేయ - గోరినానయ్య శ్రీరామచంద్ర ప్ర।
ఘోరరాక్షసగర్వపర్వతకులిశంబగు - భూరిగుణసాంద్ర సచ్చరిత్ర రామ।

మాంగీచవాయనివారశరసంధాన - ధారశోభన ... విహార రామ॥
పరవాసుదేవయనుచు యపాత్రమాకొసగి-యురసిపోషింపగదవయ్య రా॥
పరధనంబునుపరస్త్రీలనుపేక్షించు-సహనికబ్బునె మోక్షమరయ రా॥
కామాదిషడ్గుణస్తోమంబడంగమీ-నామామృతమె దిక్కుస్వామిరా రా।
నష్టులఘుదానవులనష్టంబుగాజేయ - బుట్టితివికోసల్యపట్టి రామ॥
కష్టపడితినయ్య పట్టాభిరామనా - కిట్టుపదలి ... దేలు రామ॥
కేశవాయనిన శివపాశముగాలగున - ... ప్రకాశ రామ॥
నారాయణానీదునామామృతంబెప్పుడు-పారాయణముసేయ నుదయమసేయ రా।
మాధవాయనుచును మనమునమిమ్ముగొల్తు సాధుస ... యాంభోధి రా॥
గోవింద గోవింద గోపాలకృష్ణయని - గోపకలుగొల్చి నాథుగోప ॥ రా॥
విష్ణునామసర్వవరిష్ఠునాతత్త్వభూవిష్ణునానిర్మలకృష్ణ॥ రామ।
శ్రీధరాశ్రీకరాశ్రీనారసింహా గంగాధరస్తోత్ర మానసం। రా।
మత్స్యమయిజలధిలోజొచ్చి సోమకుద్రుంచి-తెచ్చి వేదమ్ములకిచ్చు రా॥
కూర్మరూపముగొండికొండమూపునదాల్చి,కూరిమితోనమృతంబుగూర్చు
వారాహరూపమున వసుధగొమ్మునసెత్తి-సురలరక్షించు దాశరథి రా॥
శరణన్నప్రహ్లాదునగరుణించిరక్షింప-నరసింహమూర్తివైనట్టి రామ ప్ర।
వామనరూపమునభూదానమడిగియుబలిని-భూమిక్రిందడంచి పోల్చు రా॥
పరశురాముడవంగ నరపాలకులనెల్ల నరసిహరిగొన్నదాశరథీ రామ।
శ్రీరామమూర్తివై యారావణునితలల్-థారుణిబడ-గూల్చినావు రా॥
హలధరుడవై ధరణిపాలకులనెల్ల-బాలిపుచ్చుతెలుగు మాపాలిరామ।
సిద్ధసన్మునిమనోబుద్ధుండవై నీవుబోధుండవయితివి ప్రభువు॥ రామ।
కలికిరూపముదాల్చికలియుగంబుననీవు-వెలసితి విభద్రాద్రినిలయ రామ।
అవ్యయుడవై నసీయవతారములగలచి-దివ్యులై నారుములులయ్యె రామ॥
శ్రీరామనీనామమేవేళస్మరియింతు-స్వామికయసేయు నాపదలు రామ।
అప్పశేషశయన యెప్పుడునునినుమఱువ-నొప్పంగాబ్రోవు వరదప్ప రా॥
పట్టాభిరామనీనుప్రభుడవనినమ్మితిని - కష్టపెట్టకనుచేకొను॥ రా।
పాహిశ్రీరామనీపాదపద్మాశ్రయుడ-పాలింపుమీ భద్రశైల॥ రా॥
పాహిరామప్రభో పాహిరామప్రభో - పాహిభద్రాద్రినదేహి॥ రా॥

బృందారకాది సబృందార్చిత పదార - విందసందర్శితానంద రామ।
తల్లివిన్నీవెగా తండ్రివిన్నీవెగా - దాతవు నీవె మాధవ శ్రీ రామ।
పల్లవాధరులైన గొల్లభామలు గూడి-యుల్లమలరగ సురతంబుల్ల రామచంద్ర।
మల్లరంగంబున మల్లమల్లుల ద్రుంచి - యుల్లకంసుని ద్రుంచు మల్ల రామచంద్ర॥
కొల్లలుగ నీమాయ నెల్లవిధముగ జేయ - నల్లాడుచున క్రీడించు రామ।
తమ్ముడనీవు పార్శ్వములం జేరి వి-ల్లమ్ము లెక్కిడి విల్లుబట్టిన రామ
కమ్మకొన శాత్రవులు హతమౌనుచు వచ్చెదరు-దమ్ము ఖ్యాన శరణము జేసి।
రమ్ము నాకిమ్ము మధయాంబుని పాదములు-నమ్మినానయ్య శ్రీరామచంద్ర।
కంటిమీ శంఖము గంటి మీ చక్రము గ-గంటి మీ పాదము గంటి రామ।
వింటిమీ మహిమ వెన్నంటి తమ్ముడనీవు-వెంటరారయ్యా వెంట రామ।
మేము మీ వారమయి నామురక్షించుమ-న్నాము జానకీశ్రీ రామచంద్ర।
నామనోవీధిపై ప్రేమతో నుండుమీ- భూమిజాసహిత జయ రామచంద్ర॥
మీ మహత్త్వంబు విన్నా మనస్సంతుష్టి-నుంబు వేనువు బుట్టె స్వామి॥
ఏమి రాయన్న మీకేమి నేరమ్ము జే-సేము గాకున్న దూరేమి॥ రామచంద్ర।
శ్యామల సుందరం కోమలం జానకీ - కాముక త్వాంభజే రామచంద్ర॥
కామితార్థమ్ము లిచ్చేను మహత్త్వమ్మని। న్నె మొరాలించు స్వామి। రా॥
కామితప్రదుడవై ప్రేమతో రక్షించు-స్వామి సాకేతపురి। రామచంద్ర।
అన్న రావన్న నీకన్న నా విభాకనెన - కన్నా నా చేరినాయన్న రామచంద్ర।
విన్నగా కర్ణ వేత యన్యలంగానర్ల - గన్నతండ్రీ వురమాయన్న రా।
వెన్న దొంగిలితిన్న చిన్నికృష్ణమ్మని - నన్నగావవె మొరాలన్న రామ।
ఎన్నెన్నొ జన్మముల నెత్తగా జాలనిక - నిన్నె నమ్మితి వన్నెంటు రామ।
ఎన్ని విధములనైన నిన్నె నమ్మిన వాని-మన్నించు కరుణ చేయుమన్న రామ।
పన్నగాధిపశాయి భావనాతీతనం - పన్నగామునవి విననన్న రామచంద్ర।
ఏటివాక్యంబు మీ సాటిదైవంబు మహ-యీ ధాటికి భువి దేవ మేటి రామచంద్ర।
పాడుమన్నిమ్ము గొని మాడు మనోస్యమున-వేడుకున్నన్ను గాపాడు రా॥
వేడుకోగానె నీజోడు కాడనుమనీవు - కూడి రారయ్య నాతోడ రామచంద్ర॥
నేడు నా కోర్కెలీడేరగా జేసికా - పాడరాకరి నేడు జూడ రామ॥
మూడు మూర్తుల కాధారులైన మెచేర్చండి। నాడు విడి [illegible] విన్నాడ రా।
మూడు మీ [illegible] దిపుల గో - [illegible] రా॥

పుండరీకాక్షమార్తాండ వంశోద్భవా - ఎండలని శ్రీకోదండ రామ।
కుండలీశయనభూమండలోద్ధరణవా - మండజనా గణకోదండ రామ॥
నిండుకయతోడనా యుండబాయకను - చిక్కిన పాదమకోదండ రామ॥
జాతకౌతూహలం సేతుకృత్వాగమా-పూత సీతా తేదాత రామ ప్ర॥
పాతకులలో మొకటి పాతకుడనావంటి - పాతకుని గాచు శ్రీఖ్యాతి రా॥
భూతనాథునివిల్లుఖ్యాతిగాఖండించి - సీతకైకొన్న విఖ్యాత॥ రామప్ర॥
పూతనా కల్మషోద్ఘాతనా శత్రుసం-ఘాత గా సీతా సమేత రామప్ర॥
జాతినీయులులేక భూతలంబునదిరుగు - ఘాతకుల వమార్చునేత రా॥
ఎప్పుడుగాని కంటికిని రెప్పవలెగాచిన-నొప్పింపగాగ పుమాయప్ప రా॥
ఏదయానీకగూ యోదమూంభోనిధే - యాదిలేక నున్నామిాద దా॥
ఘోరరాక్షసగర్వ హరవిశ్వంబరో - దారగుణసాంద్రవిస్తార రామ॥
మోక్షమునసీవు నన్నాకుకోవయ్యాగో-దావతీరభద్రాద్రి రామ ప్ర॥
నీదుబాణంబులనునాదుశత్రులం బట్టి-బాధింపకున్నావ స్వామి॥ రామప్ర॥
ఆదిమధ్యాంతబహిరంత రాత్ముడవనుచు - వాదింతు వేజగన్నాథ రా॥
చాలదేమిా పదాబ్జాతములనాటి పదు-నాల్గు లోకంబులనుగూడి రా॥
ఏలయిాలాగుజాగెలచేసెదవుమ - మ్మేలుకోవయ్యమాపాలి రామప్ర॥
పాలువెన్నయుమ్రుచ్చిలించితంచుయశోదరోలగట్టినవమా మాజాల రా॥
కొల్లలుగ్రవ్రేపల్లెపల్లవాధరులతో - నల్లిబిల్లిగనురంజిల్లు॥ రామప్ర॥
వాలినొక్కమ్ముననుగూలనేసినసౌర్య-శాలిదశాదినులతుజాల రా॥
సాలభంజికలనిర్మూలంబుసేయగా - జాలితివిగో పాలబాల రామప్ర॥
తాళవృక్షములొక్కకోల దొరగూలంగ-దూలించినశౌర్యసాలి రా॥
శిలయైనయహల్య శ్రీపాదములుసోకి-నెలతయైమిముమదిలచె రామ॥
వినవయ్యమనవినిగ్రక్కొనవయ్యతప్పులం - గనవయ్యనమ్మితినోనుచు॥
దానధర్మంబులుగాని దపజపంబులునునీ - నామకీర్తనకుసరిగావు రామ॥
మానావమానములు మహినినీవై యుండ-నీయెడనుచింతగాకేల రా॥
జ్ఞానయోగాభ్యాసమునమునుండెడివారి - కానంగ వచ్చునా నావు రా॥
భానువంశమునందు మానవాధిపుడై - దానవునిబట్టిమార్చినావు॥ రా॥
అఖిలేశపూర్ణమాహ్నదివాసనాయునవి - వినుదేవదేవకీర్తనము॥ రా॥
నూనమైయాశ్రితవాదాన్యమైసుజనన-వ [illegible] దారన్య రా॥

వ. ఇవ్విధంబున రాములం గూర్చి స్తుతింపుచుండ నాంధ్ర [illegible] డీనుండగు రాముండు దాసునకు ప్రత్యక్షమై యాచోరులం [illegible]గును వారు చన రామదాసుగారిని రామానుగ్రహంబు గలంచిన [illegible] రక్షించితివా, నీవంటి దయాళు లెవ్వరు స్వామీ యని స్తోత్రము చేయుచున్నారు.

నాదనామక్రియ రాగము - ఏక తాళము.

రాముఁడు గలఁడు - నా పాలి శ్రీ - రాముఁడు గలఁడు। రాము [illegible] త్రిపురారి ముఖాదుల - క్షేము [illegible] రాముఁడైన శ్రీ రాము। [illegible] - దాసుల నేలు - [illegible] - [illegible] కృపవెన, [illegible] రాము॥ [illegible] తాను, [illegible] వాల్మీకి [illegible], [illegible] యుచ [illegible], [illegible] భయము లేదను॥ రాము॥ [illegible], జగదను [illegible], [illegible], [illegible] బంగారు [illegible] ల గేయ పదముల, దాసునుజేరు॥ రాము॥ [illegible], రామ దాసు జంట బాయకను, వెంటనంటుచు వేళకృపతో, కంటిని [illegible], రాముఁడు॥ వ॥ మంత్రమున వేసుకొనుచున్నారు. [illegible]

ప్రార్థనము గాను, [illegible], ప్రవేశించెను [illegible] సదయ రామచంద్రా॥ [illegible] చెరసాలలో, [illegible], [illegible], [illegible] నిష్ఠుర [illegible] గృహములచ [illegible], [illegible], నన్ను దగన నాదైవమని [illegible], [illegible] ప్రా॥ ౧॥ [illegible], [illegible], [illegible] బ్బగనడువగను, [illegible] ముగ [illegible], [illegible] వస్త్రము పే నాపై [illegible], [illegible] శ్రీరామ యన్నె, [illegible] యప్పుడు॥ ప్రా॥ [illegible], [illegible], [illegible] యా చోరులు [illegible], [illegible] స్వామి, [illegible] నేను [illegible] భయము లేక - [illegible] రక్షకా దాస [illegible] గల [illegible]॥ ప్రా॥

వ. ఇవ్విధంబున బహుసంతోష భరితుండయి [illegible] రాములం [illegible] యాగిరి [illegible] ల [illegible] చుచున్నారు.

కాంభోజి రాగము - ఆది తాళము.

బహుకాలము నన్ను శ్రీ - [illegible] ల [illegible] బ॥ [illegible] - [illegible] కల్లలాడుచు [illegible] - [illegible] పుడను [illegible] - [illegible] ర్పు సేయక నన్ను రక్షింపవలెను శ్రీ - [illegible] బ॥ అఖిలలోకంబులకు నాధార మైయున్న - [illegible] సఖుడుతో గూడ [illegible] - నన్నుయిక [illegible]

తోలగ॥ బ॥ రామదాసుని యేలుకొనుటకు శ్రీభద్రాద్రి-ధాములై యుద
యించిరి - యేమికోదువలుమనకు నెఱుక గలుగ గజేస - నేహ్యాంబు
లితరమెల్లకల్ల॥ బహుకాలమునకు॥

వ. ఇవ్విధంబున సంతోషించుచు మరియును నారాముల నేమనికొనియాడు
చున్నారు.

కన్నడరాగము - చాపు తాళము.

హరిహరిరామ నన్నరమర చూడకు-నిరతము నీనామస్మరణ యేమ
రను॥ హరి॥ శరధిబంధన దశముఖమర్దన పశుపతిరంజన పాపవిమోచన॥
హరి॥ మణిమయభూషణ మంజులభాషణ రిపుజనభీషణ - రఘుకుల
పోషణ। హరి॥ పతితపావన రామ భద్రశైలధామ - సతతము శ్రీరామ
దాసుడనికనేలు॥ హరి॥

వ. అని యివ్విధంబున స్తుతింపుచు రామదాసుగారిన్ని దినంబులనుండి నిన్నాశ్రయిం
చియున్నాడగాన నీదర్శనంబిమ్మనికీర్తనము చేయుచున్నారు. అసావేరిరాగం-ఏకతాళం

రామా నీముద్దుమోము జూపరా సుందరరామా - నీముద్దుమోము
జూపరా రామా-భద్రాచలధామా తారకనామా॥ రా॥ నీముద్దుమో
మునేగంటిగా, నిన్ను చాల నెఱనమ్మియున్నానుగానె, ఇతరదైవముల వేడబోనుగా,
విడువని బిరుదుగట్టుకొన్న నిన్నెగాని, యెట్టు జెట్టుకొంటె వాళ్ళలకుప్పవంటి॥ రా॥
మురిపెంపుకొప్పు బిగిపడగా, ఆణిముత్యాలసరులల్లాడగా, శేషికరవయిన నడుమసీ
యాడగా, అట్టె బిరబిరవచ్చి మీపినతల్లిసుమిత్ర, శీఘ్రముగ కమ్మరిలకము దిద్దినట్టి॥ రా॥
డాలైన వల్లవాటుగుల్కగా, యింద్రనీలాలగుంపునాంగుగుల్కగా,, నీట్లు హేమాద్రి॥
బ్రహ్మమని పల్కగా, చిన్నబాలుడవయినట్టి జాబిల్లికూనవంటి॥ రా॥ ముక్కునముత్యా
మింపుమిఱగాను, చెక్కుటద్దముముద్దుగుల్కగా, ఘనమక్కున వాలదారలొల్కగా,
ప్రేమమున్నటుమువచ్చి యత్తకౌసల్య యక్కున జేర్చి వెలబాసి జూపినయట్టి రామా॥
[illegible] మోహము [illegible] న్నా స్మృతి దీపింప
గా, [illegible] బాలుడ॥ రా॥

వ. ఈ లాగున స్తుతింపు రామదాసుగారు తానీషా యిచ్చిన వరహాలు జాగీరు
పర్వానాలు శాల్వాలు భూషణంబులు మొదలయిన సమస్తంబును దీసుకొని గృహంబునకు
బోవుటకు మున్ను హృదయకమలనివాసుండగు రాముని నివాసంబునకుం జని సమర్పించు
దర్శనంబొనర్చి రావలయునని వచ్చుచుండ నా భద్రాచలంబున నివసించు భక్త
సమూహంబులు తంబుర చిటితాళ మృదంగాదులగు గానసాధనంబులం గొని పర
మానందంబుగ భక్తుండగు రామదాసుగారిని దర్శించుటం యి గంధపుష్పతాంబూల ఫల
ద్రవ్యంబులం గొని ఎదురేగి యాభక్తునకు సమున్నతిమిత్రంబులు సాష్టాంగదండ సమస్కా
రంబులొనర్చిన వారింగూడుకొని రామకీర్తనంబులు పాడుచు భద్రశైలంబునకు బోవు
చున్నారు॥ వ. గోపన్నగారు, భద్రగిరికిం బోయి శ్రీరామచంద్రుల పునర్దర్శనము
చేసి స్తుతించుట.

పున్నాగవరాళి రాగము - రూపకతాళము.

జానకీరమణా-కల్యాణగుణ సజ్జనావననిపుణా॥ ఓనామాలు వ్రాయగానే నీనామమే తోచు।జా॥ నారదుజూచిననీదు-అంశమే గానవచ్చె జా॥ముద్దుమోమునుజూచి-మునులెల్ల మోహించిరి॥ జా। దుష్టులునిన్ను జూడ-దృష్టి తాకునుగాని॥ జా।ఎన్నిజన్మాలెత్తిన-నిన్నే భజింపనీవే।జా॥ ముక్తి నేకోల్లనీదు-భక్తిమాత్రముచాలు॥జా॥ రాతినాతిగ జేసె-నీ తిరువడిగళేగాదా॥ జా॥నారదాదిమునులు-పరమపదమందిరగర॥ జా॥ సత్యస్వరూపమున ప్రత్యక్షమైనావు॥జా॥భద్రాచలనివాస-పాలితరామదాస॥ జానకీ॥ వ॥ ఈగతిహరిదాసులంగూడుకొని పరమానందమున రామభజనముచేయుచు భద్రశైలశిఖరంబు జేరనంతకుపూర్వమే అర్చకులు రామదాసుగారికి దర్శనంబొసంగుటకై గుడిబీగములు దీయించి సమస్త పూజాద్రవ్యములు నాయత్తము చేసికొని కాచియుండుతరినా రామదాసు గోపురద్వారప్రవేశము చేయుచు నానంద బాష్పములు దొరుగ నీకాలంబునకు రాముల గనుగొనగలిగెగదాయని కీర్తనము చేయుచున్నాడు.

పంతువరాళిరాగం - ఆదితాళం.

రామనామముబల్కవే-పాపపుజిహ్వా-రామనామము బల్కవే॥ రామనామమునీవు ప్రేమతో బల్కిన-స్వామియెల్లప్పటికి కామితార్థములిచ్చు॥రామ।మతిలేనివారలెల్లను-సీతాపతిని-సతతము దలచినను-హితవునవారిపూర్వకృతములెల్లమాన్పి-అతులితసామ్రాజ్యానందమొసంగ చేయు॥రా॥సారాసుందరాకారుని, వేసారకెపుడు-కోరిభజింపుచుండ నీ-భూరికృతకల్మష ఘోరములన్నియు-చేరనియ్యకగొట్టిపారదోలెడి రఘు॥ రామ॥దాసులను బ్రోచుచు-భద్రగిరిని, వాసుడై జగము బ్రోచుచు-దోషము లెల్లబాపి వాసిగధరణిరామ, దాసునిహృదయనివాసుడై నసీతా॥రా॥

వ॥ ఇవ్విధంబున మానసనియమమున పూర్వకముగా స్తుతిచేయుచు ప్రాకారప్రదక్షిణము సేయుచు ధ్వజస్తంభముకడనిలుచుండి కీర్తనము సేయుచున్నాడు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

భజరే శ్రీరామం-హేమానస-భజరేరఘురామం॥భజరేరఘురామంభండనభీమం-రజనిచరాఘునిరామంరామం।భజ॥వనరుహ నయనం కనదహిశయనం-మనసిజకోటిసమానరి॥ భజ॥ తారకనామం దశరథరామం-శ్రీతులసీదళశ్రీకరధామం॥ భజ ॥ శ్యామలగాత్రంసత్యచరిత్రం రామదాసహృద్రాజీవమిత్రం॥ భజ॥

వ. అనియివ్విధముగ కీర్తనము జేసిన ప్రాంగణప్రదక్షిణ చేయుచున్నారు.

శ్లో॥ హేరామభద్రాశ్రయ హేకృపాళో॥ హే[illegible]శరణ్యమూర్తే
పునంతుమాంత్వచ్చరణారవిందం। జగత్పవిత్రం శరణంమమాస్తే।

వ॥ ఇవ్విధంబున ధ్వజస్తంభమువద్ద వందనంబొనర్చి, రామదాసుగారు దాసులంగూడి ప్రాకారప్రదక్షిణంబొనర్చుచు కీర్తనంబు చేయుచున్నారు.

కన్నడరాగము - ఏకతాళము.

రామరామ రామసీతా రామరామ నామమసీ మాదిలేదా నామీఁదనింక యున నీకు దయరాదా-పాదములకు మ్రొక్కెదరా-పలుమారు విన్నవించెదా॥ తప్పులెంచబోకుమీకుగొప్పతనము చెల్లదు-తప్పదు నిన్నునమ్మితి తప్పక నన్నురక్షించు॥ రామ॥ పలప్రత్యేకముగా వయ్య మిసేయుదురా మయ్య-జాలము సేయకుమయ్య శరణంటినిగదయ్య॥ రామ॥ యెంతబలమో నీదుమాయయెన్నటికి తెలియదాయె-అంతరంగము తెలియదాయె ఆసగలుతొలగదాయె॥ రా॥ పతితపావనా బిరుదుపాలి మకోనొరాసబోకు, ఇతరులను వేడనీకు జగదీశ్వరాపలాయరాకు॥ రా॥ నమ్మి కొల్చుని న్నేగాకనాచేతనేమానీకృపలేక - నిన్నునే వేడెదందాక మీసొమ్మునాను పరాకా ఇక్ష్వాకువంశమునబుట్టినావే మయ్యానను చేబట్టి-రక్షించనిట్టిది యేటిన్యాయమో దశరథపట్టి॥ రా॥ భద్రగిరిధామర నుపా భక్తినివకలనిరా, క్షుద్రదైవముల గొలిచెదమా-చూడుమీదయ ద రచెదమా॥ రామ॥

వ. ఇవ్విధంబున ప్రాకారప్రదక్షిణంబుగ వచ్చి గర్భగృహంబు లోపలం బ్రవేశించి శ్రీసీతాలక్ష్మణసహితుండై వసించియున్న రాములంజూచి ఆనందపరవశుండై కన్నులనానంద బాష్పములు దొరుగ నై ఊచి మనంబు రామమూర్తియందు లీనంబు జేసి చిత్రించిన చిత్రముకై వడి కొంతవడవు నిలువంబడి గద్గదస్వరంబున నిట్లని కీర్తింపుచున్నారు.

శంకరాభరణరాగము - చాపుతాళము

కంటినేడు-మారాముల - కనుగొంటినేడు॥ కంటినేడు భక్తగణముల మాపాలి-పంటభద్రగిరి నంటియున్నవాని॥ కంటి॥ చెలువొప్పుచున్నట్టి సీతాసమేతుని-కొలువుతీరిన మాకోదండ రాముని కంటిని॥ కస్తూరితిలకము-ఘననీలగాత్రము-కరుణారసముగురియు కండ్లుయుగలవాని॥ కం॥ హొలుకుమంజి ముత్యాల సరములు మెరయుగ - నురిపెంపు చిరునవ్వు మోముగలిగినవాని॥ కంటి॥ ఘల్లుగల్లని పైడి గండెలు మ్రోయు -

తళుకుబెళుకుపాదతలంబులుగలిగినవాని॥ కంటిని॥ కరుణాబంగారుచేలగాంచి జగములుగప్పశరచాపములు కేలధరియించుస్వామిని॥ కంటి। ధరణిశ్రీరామదాసునిరక్షించు-పరమపురుషుడైనభద్రగిరీశుని। కంటిని॥

వ. ఇవ్విధంబునకీర్తనముచేసి నిలువంబడి యున్న రామదాసు గారికి రాములవారిదర్శనం బిప్పించుటకై అర్చకులురాములవారికి షోడశోపచారపూజలుగావించితులసీ సహస్రార్చనము జేసి ధూప దీపంబులొసంగి తిరతిరుమాల శేషోపము నారామదాసునకొసంగిన యతండు శ్రీరాములంగూర్చి యిట్లని కీర్తనంబు చేయుచున్నాడు.

శ్లో॥ శ్రీరామచంద్ర కరుణాకరదీనబంధో। సీతాసమేత భరతాగ్రజరాఘవేశ। పాపార్తిభంజనభయాతురదీనబంధో।పాపాంబుధౌపతితముద్ధరమామనాథ॥ ౧॥ వందేరామమనాదిపూరుషమజం వందే రమానాయకం। వందేహారకిరీటకుండలధరం వందేంద్రనీలప్రభం। వందేచాపకలంబకోజ్జ్వలకరం వందేజగన్మంగళం। వందేపంక్తిరథాత్మజం మమగురుంవందేసదారాఘవం॥ ౨॥ వందేకౌసక గాతనాభ్య భినుతంవందేఘనశ్యామలం। వందేతారకపీఠమధ్యనిలయం వందేజగన్నాయకం। వందేభక్తజనౌఘదేవవిటపం వందేసురవ్రాల్లభం। వందేసత్యమతీతివాక్యజనకం వందేసదారాఘవం॥ ౩॥ వందేసూర్యశశాంకలోచనయుగం వందేజగత్పావనం।వందేపత్రసహస్రపద్మనిలయంవందే పురారిప్రియం। వందేరాక్షసవంశనాశనకరంవందేసుధాశీతలం। వందేదేవకపీంద్రకోటివినుతంవందేసదారాఘవం॥ ౪॥ వందేసాగరగర్వభంగ విశిఖం వందేజగజ్జీవనం। వందేకౌశికయాగరక్షణకరంవందేగురూణాంగురుం। వందేబాణశరాసనోజ్జ్వలకరంవందేజటావల్కలం।వందేలక్ష్మణభూమిజాన్వితకరం వందేసదారాఘవం॥ ౫॥ వందేపాండుర పుండరీకనయనం వందేందుబింబాననం। వందేకంబుగళంకరాబ్జయుగళంవందేలలాటోజ్జ్వలం।వందేపీతదుకూలమంబుదనిభంవందేజగన్మోహనం। వందేకారణమానుషోజ్జ్వలతనుం వందేసదారాఘవం॥ ౬॥ వందేనీలసరోజకోమలరుచిం వందేజగద్వందితం। వందేసూర్యకులాబ్ధికౌస్తుభమణిం వందేసురారాధితం।వందేసాధకపంచకప్రహరణంవందేజగత్కారణం। వందేవింశతిపంచతత్త్వరహితం వందేసదారాఘవం॥ ౭॥ వందేసాధక వర్గకల్పకతరుంవందేత్రిలోకార్చితం।వందేరాజలయాంత్రకస్థలగతం

వందేశ్రీవన్నాత్మకం వందేరాగవిహీన చిత్తసులభం వందేసభానాయకం। వందేపూర్ణదయామృతార్ణవమహం వందే సదారాఘవం॥ ౮॥ వందే సాత్త్వికతత్త్వముద్రితతనుం వందేసదానాయకం। వందేచారుచతుర్భుజంమణినిభంవందేషడ్జస్మితం। వందేబిల్వపిపీలికాదినిలయంవందేపరాద్విగ్రహం। వందేపన్నగతల్పశాయినమహంవందే సదారాఘవం॥

వ. ఇవ్విధమున శ్రీరాములవారి దర్శనంబొనర్చి పరమసంతోషమున గృహమునకుబోవుటకయి మరలి వచ్చునప్పుడు హరి దాసులం గూడికొని భగవద్గుణానుకీర్తనము జేయుచు వచ్చుచున్నారు.

సౌరాష్ట్రరాగము - చాపుతాళము.

రామచంద్రానన్నేలవో రక్షింపవో నేనెంతో వెలుఁగ-నెచ్చిత్తము నా భాగ్యము నిన్నే నెఱనమ్మితి॥ భరతునివలెనునేను పాదుకలుపూజింపనేర, కోరిలక్ష్మణునివలె కొల్వనేర॥ ఓర్పుతో గుహునివలెనోడనడుపనేర, నేర్పుతో వాలివలె నిన్నెఱుగనేర॥ అంగదునివలెనేనుఅడుగునేబట్టనేల-సంగరమునసుగ్రీవునివలెసాధింపనేర॥ గాలిపక్షివలెనేను తాళిమిగనోపనేర-బలిమితోహనుమంతునివలె పాటుపడనేర॥ లీలతోశబరివలెలాలించివిందిడనేర-మేలిమిగసీతవలెమెప్పింపనేర॥ గజరాజువలెనేనుగట్టిగమొరబెట్టనేర-విజయునిసతివలెవినుతింపనేర॥ గుఱిగా జాంబవంతునివలెకోరిభజింపనేర-చేరివిభీషణునివలెశరణననేర। పరగజటాయువలె ప్రాణములీయనేర-తిరముగహల్యవలెగీర్తింపనేర॥ నేను రామదాసునివలెపూనినిన్నుభజియింపనేర - దీనునిరక్షించుభద్రాచలరామధీర॥ రామచంద్ర॥

సావేరిరాగము-చాపుతాళము.

రామసుధాంబుధిరామరామనాపై యెందుకుదయ రాదుర - వేమరువినయముతో వివరించిన నామనవివినవేమిర॥రామ। మక్కువనేనెంతబతిమాలుకొన్ననీమనసుకరుగదేమిర-నిక్కముగా తల్లితండ్రియు నీవనినెఱనమ్మియున్నానురా॥ రామ॥ దిక్కునీవనియున్ననన్నుజూడ వికమాకు దిక్కెవ్వరున్నారుర-యెక్కడనున్నావో రామయాలకించవింత పరాకేలర॥ రా। ప్రతిదినముదరపోషణసేయుటకొడ్డుప్రయాసమని తిరిగితి [illegible]-మణిలేనిధనికులేగతియని దినమునేస్తుతిసేయసాగితిర॥ రామ॥ సతతముమాయసంసారము నమ్మిదుర్గతినొందగానైతిర-పతితపావనచాల-ఖలతనొందివచ్చితిగతిజూపిరక్షించర॥ రామ॥ నీపాదసేవచేయనసజ్జనులకు

ఏపాపములంటవుర - తాపత్రయవ్యథలుమాన్పినన్ను నీదరిజేర్చిగావవేరా॥ ఈపట్లరక్షించికాపాడకున్న నేనెవరివాడనోదుర - ఆపద్బాంధవ భద్రాద్రి రామదాసుడనుచునన్నేలుకోర॥ రామ॥

వ. మరియు నాగిరిరాజంబుడిగ్గి [illegible] భక్తులం గూడుకొని భద్రగిరి శైలంబునకు ప్రదక్షిణముసేయుచు రామదాసుగారు ఆనందనృత్యము సలుపుచున్నారు.

నాదరరాగం - ఆదితాళం.

శ్రీరాములదివ్యనామ స్మరణసేయుచున్నజాలు, ఘోరమైనతపములనుకోరి నేటికే, మనసా। శ్రీ॥ [illegible] శ్రీరామునామధ్యానముసేసినజాలు - వేదశాస్త్రవిషయులను వెదకనేటికే - మనసా॥ శ్రీ। ౧। భాగవతులపాదజలము పైనజల్లుకొన్నజాలు, గంగాదితీర్థయాత్ర [illegible] పానమేటికే - మనసా॥ శ్రీ॥ పుణ్యులహింససేయకున్న పరమధర్మమంతెచాలు - సకలను రక్షింతుననికల్ల నేటికే - మనసా - దొరకొనిపరులధనము దోచకయుండిన చాలు - గుడులుగానుగోపురములుకట్ట నేటికే - మనసా - శ్రీ। ౩। పరగ దీనజనులయందు దయయుంచిన చాలు - పరమాత్మునియందు ప్రీతిపెట్ట నేటికే - మనసా - హరిదాసులకు పూజాచరించిన జాలు - [illegible] యునదేటికే - మనసా। శ్రీ। జపతపానుష్ఠానములుచేసిరి మూఢులకై బుధులు, జగత్పతిదివ్యనామచింతకోసమై, మనసా, చపలము [illegible] ఏకళచింతించేమహాత్ములకు, జపతపానుష్ఠానములు సేయ నేటికే, మనసా॥ శ్రీ।౪॥ అతిథివచ్చి మాకన్నయన్నమిడిన చాలు - క్రతువులుసేయవలయు ననెడికాంక్ష నేటికే - మనసా - సరగను మా భద్రగిరిస్వామిని నమ్మిన చాలు - ఇతరదైవములనిల వెదకనేటికే - మనసా। శ్రీ। ౬।

వ. ఇట్లు నానావిధకీర్తనలం బాడుచు జన్మసాఫల్యము గాంచినవని కీర్తించుచున్నారు. జంఝూటిరాగము, చాపుతాళము.

నరహరిసన్నుతనరులనునమ్మి నరకష్టముపడుదున, చెఱకుండగ వెఱ్ఱి వెలగపండు సమిలినజిహ్వాకును రుచియున, మనసా॥ నర॥ కాళ్లుండగ మాకాళ్లతో నడచిన కాని వచ్చునా, పెళ్లుండగ నుమ్మిని [illegible] నుండు దాహముదీరున, మనసా॥ నర॥ సొమ్ము యుండగ కోయ్యబొమ్మను గలసిన [illegible] కేకోనసాగునా, అమ్మయుండగ పెద్దమ్మను గొనిన యన్నము పెట్టదున, మనసా॥ నర॥ అన్నముండగ సన్నగిన్నము దినిన ఆకలి తీర దీరున, కన్నులుండగ చుట్టిక కన్నులగలపిన కానిపిస్తుదురున, మనసా॥ నర॥ [illegible] భద్రగిరిపై [illegible] గనసెప్పిన, మనసా॥ నర॥ వ. ఈలాగున కీర్తనముజేయుచు రామదాసుగారు స్వగృహమునకుముందునిలువంబడి యిట్లని కీర్తించుచున్నారు. మోహన, రా, ఆది, తా.

మానసమా నీవు మఱువకుము, [illegible], దానము రామమంత్రాను సంధానము॥

[illegible]న॥ సారంప్రగురుని క్తిని బకుము, సం, సార ఘోర [illegible]టుపలో [illegible]రకుము, దరి చేరని కోరుకులగోరకుము, అయిదాంటివెనువెంటబాఱకుము భ్రష్టుమన॥ ౧॥ పరదైవము లకుమ్రొక్కకుము, లోల, సరసజముఖులకు దక్కకుము. ఘోర, పరదుఃఖముల్లను బాయనుము, దాశరథికథామృత, సారములోరుచు, మాన. ౨. చ[illegible]పాపమువెలుగొందుసుము, ఉజ, ద్విజాపులకొల్లఁబెంపుసుము, శాంతిద్రవ్యా[illegible] మంచి[illegible]ము, శ్రీభద్రాచల రామవాసపోషక భక్తిమానస॥

వ. ఇప్విధమున భగవద్ధ్యానముజేసి నెమ్మదింటె ది రేయి బగలు రామదాసు గారు హరినామస్మరణము గానము చేసు విప్రులను భోజనములం[illegible] పజేయుచు పగ మానవుపైన నుండగ అప్పుట భద్రగిరియందు సీతాదేవి రాము జూచి [illegible]ట్టి అంత రంగ [illegible] రామదాసునకు దర్శనంబొసగక [illegible] తానీషకు దర్శనం బొసంగెను. [illegible]త్యంబనాది గామియందునత్యంబయ్యె నిటులని [illegible]చుకుగ రంజెటం గంపుడనిన శ్రీరాముడు మొగమున [illegible] సీతాదేవి [illegible]చున్నారు.

శ్రీరాములు తానీషాగారి జన్మవృత్తాంతమును సీతాదేవికి జెప్పుట.

తానీషా పూర్వజన్మవృత్తాంతము.

క. గంగానదియుత్తరమున। శృంగారంబై చెలంగుశ్రీ నగరమున[illegible]। గంగాజలమున దినముసు॥ [illegible] స్నానముగడ [illegible]సుజుదు చేయుచున్॥ క। [illegible] పదవిజెందుదీవ్రం బనుచుచుం[illegible]కు [illegible]వాక్యంబుల్। [illegible]దుకొకపి[illegible] యుం[illegible] నరెంపుచుండెసా యనమెలమిన్. క. ఒకదివసమునకొంతగలవా॥ డు పరమేశ్వరుడ [illegible]లుగండీయెడ నను చున్। వికలముగవలచిపిప్పం। డొకజలఘటముశిరమున [illegible]బడవై[illegible]న్॥

ఉ॥ నిండువెలుంగుమూర్తిగ [illegible]యాభుజంగమరాజ[illegible]ండలి[illegible] ఘనునర్ధచంద్రపం। మండితమస్తకుహారుమల్లికా। పాండురవర్ణ[illegible]హత[illegible] [illegible]ను [illegible]మగిరీంద్రచారుకో దండుమహో[illegible] గజ[illegible] ఖండుని గాంచెముందఱన్॥

వ. ఇట్లుప్రత్యక్షుండైన ఉమేశుం బలువిధంబుల గొనియాడం దొడంగె.

రగడ॥ జయజయశంకర సాధువశంకర। జయ[illegible]మరిపుభటజయ నాశంకర। శర[illegible]సిరం[illegible]సజ్జనజనరంజన। శర[illegible]ప్రభ[illegible]జనజగదవభంజ న। పాహాపురాపహాబంధురవిక్రమ। పాహాయపిద్యాశ[illegible]రవిక్రమ। యు చ్చగనిను [illegible]తోలిచదువులు। మెచ్చిననిత్తువు [illegible] లగుపదవులు। నీ కవ్వరికై నిల్వపాకోపము। లోకులెంచ దెలుపుద[illegible]పుప్రతాపము। [illegible] స్వజనుడనుభ[illegible]విభేదము। బారయమనిమద[illegible]। [illegible] పుష్పమిత్రయుతెల। నఖనుతియింపబ్రహ్మాదులునోపి। [illegible] మదాం [illegible] నమిముబోగడగ న[illegible]వా సు। న్వామీ[illegible] [illegible] శరణన్నిడెను। సనాసుడనికనేరముల [illegible]। నను సర్వత్ర మునం బునుంచకు। వెలుగికజేసతి నిఫుడపచారముశరణన్న యుగడ[illegible] పచారము। వడసతి [illegible]ములు మహాత్మ్యము। తెలి[illegible]యెడజీవసత్త్వము। [illegible] జగములు। [illegible]సనసలువపుజగములు। [illegible]నయెనని [illegible]। [illegible] వ్వవనహాగడవచ్చుత। నాగుణముంచకు నను[illegible]పుము నిగుణ[illegible]వసహాయుపుము.

ధన్యాసి రాగము - చాపుతాళము

అబ్బబ్బా రామనామము-అత్యద్భుతము-గొబ్బున నేభాగ్యశాలి కబ్బునో రామనామ లబ్బి॥అబ్బ॥ సారములేని సంసార సాగరమీదే-రామనామం-పారదోలుము న్నూటరువది భవరోగములన్ని-చేరి పంచేంద్రియములన్ని చేరకపోద్రోలునామం, ఘోరమైనయమదూతలనుకొట్టెడి నామం॥అబ్బ॥ దినదినము జిహ్వాకింపై తీయగనుండె నామం॥ధనకనకవస్తువులుదయ సేయునామం, అనలుకొనలు నెక్కొశమాభివృద్ధి జేయునామం తనువును రెండనుచు మదిని తారకనామం॥ అబ్బ॥ ముక్కంటిసతికి శాశ్వతకీర్తినిచ్చె రామనామం॥ఎక్కువైనవాల్మీకిఋషికి యెప్పుడనుష్ఠానం, ఒక్కసారి రామాయన్న ఓంభూస్స్వాహా, పాములన్ని మొక్కి రెండు మూరులన్న మోక్షమీనామం॥ అబ్బ॥ దగ్గరరాడు మన్మథుడు దవ్వులనుండు, దుష్కర్మములు గొబ్బున మోహపాశముల తెగగోయునామం, మబ్బుదూదికొండవంటి మొయిలుముట్టినపాపములన్ని అగ్నిమిణుగురువలెకాల్చునురామనామం॥అబ్బ॥కామక్రోధలోభ మోహగర్వమడచు రామనామంస్వామిభద్రాద్రీశుని సద్గతినామం, నీమముతో బలికినను నిత్యమోక్ష పదవినామం, రామదాసునేలిన శ్రీరామనామము॥ అబ్బ॥

బిలహరి రాగము, ఆదితాళము.

ఎవరుదూషించిననేమి, మెచ్చిఎవరుభూషించిననేమి, అవగుణములు మాన్పియార్చేర, తీర్చేరా, నవనీతచోరుడునారాయణుడుండ॥ ఎవ॥ పిమ్మటలాడిననేమిమంచిప్రియములుబల్కిననేమి కొమ్మరోరమ్మని కోరికలొనగడి సమ్మతినాపాలిన శ్రీశ్వరుడుండ॥ ఎవ॥ వాసిపంతముమానేల, వట్టివాదులతోడ పోరేల, భాషించువారితో పలుమాఱు పొందేల, గాచిరక్షించెడి ఘనుడురాముడుండ॥ ఎ॥ అపరాధములు నెంచువారు, మాకుఉపకారులై యున్నారు, విపరీతచరితలువినుచు నెల్లప్పుడు, కపటనాటకధారి కనిపెట్టియుండగ॥ ఎ॥ వాసివన్నెలుసల్పనేల, మూడువాసనలను భ్రమియనేల, వాసిగభద్రాద్రివాసుడై నిరతము భాసురముగ రామదాసుడైయుండగ॥ ఎవ॥

నాదనామక్రియరాగము - ఆదితాళము.

రామజోగిమందుకొనరే-పామరులార-రామజోగిమందు కొనరే॥ రామజోగిమందుమీరు ప్రేమతోభుజియించినపుడే-కామ క్రోధముల

నెల్లకడకుపారద్రోలేమందు॥ రా॥ మదమాత్సర్యలోభములనుమాటలో
నిలిపెడిమందు-గుదిగొన్న కర్మములనుగూడక యెడద్రోలెమందు॥ రా॥
కాటుకకొండలవంటికర్మము లెడబాపెమందు-సాటిలేని జగమునందు
స్వామిరామజోగిమందు॥ రా॥ కోటిధనములిత్తునని కొనబోయిన దొర
కనిమందు-సాటిలేనిభాగవతులుస్మరణజేసితలచేమందు॥ రా॥ ముదము
తో భద్రాద్రియందు ముక్తినిపొందించేమందు - సహాయుడైన రామ
దాసు సద్భక్తితోకొలిచేమందు॥ రా॥

నాదనామక్రియ రాగము - ఆదితాళము.

ఆనందమానందమాయెను-శ్రీ-జానకిరామస్మరణ సేయను-నే-
డారుమేలకృపమాకుగల్గెను-ఇప్పు-డిరువై దేడింటనున్న పరమాత్ము జూ
డగానె॥ ఆ॥ పరమభక్తిశ్రద్ధగల్గెను-బహు - దురితజాలములెల్ల దొల
గెను-పటు-రాగద్వేషములెల్లవీడెను-అష్ట-రాజయోగమందున్నరాజు
నుజూడగానె॥ ఆ॥ పూర్వపుణ్యములొనగూడెను-శ్రీ పార్వతీజపమంత్ర
మీడేరెను-పూర్వకృతిని గనబడెను-పరమ-పావనమైన శ్రీహరిసేవగల్గి
నేడు॥ ఆ॥ సామాన్యులచెంత జేరము-వట్టిపామర జనులనింకగూడము-
విషయ-కామరసబద్ధులజేరి వేడము - మాకు - హరినామస్మరణజేయు
పరమభాగవతులెదిక్కు॥ఆనంద॥ రామభక్తులజేరగల్గెను-ఇతర - కా
మములెల్లవీడగల్గెను-పరభామలపయిని భ్రాంతిదొలగెను - మేము-
పరులదోషములెన్న మొరులెన్న నెదురాడము॥ ఆ॥ ఇతరచింతనలిక సేయ
ము-వేరే-ఇతరదైవములగొనియాడము ధరాపతులకు జిక్కి చింతసే
యము-ఇన-కులచంద్రుడైన భద్రాచల శ్రీరాముసేవమాన-మానం॥
ఆ॥ భద్రాద్రిస్వామిమాకుదైవము-వేరుతుచ్ఛదేవతలనుదలపము, దా
రిద్రమ్ములెల్ల మదినెంచము-భద్రగిరిరామదాసునేలిన, పరమదయా
ళుడుగల్గె॥ ఆనం॥

కాంభోజి రాగము - ఆదితాళము.

ఎక్కడికర్మములడ్డుపడెనో, ఏమిసేయుదు రామా, అక్కటనా
కన్నులనెప్పుడుహరినిజూతునోరామా॥ ఎ॥ ప్రకటమాయెపాప మెటుల
బాధకోర్తురామా-సకలలోకరాజ్యమేవిసన్నుతింపరామా॥ఎ॥ పృథివి
లోనపూర్వజన్మపూజలింతెకా-వ్రతమగడ పవలయు విషయవాంఛవ
దలకా॥ ఎ॥ మూడునెలలాయెరాముని ముందరనిల్వకా - ఎన్నడిట్లుండి
నేను నెఱుగరాఘవా॥ ఎ॥ కోరిభద్రాచలరాముని కొలుతు నంటిని-
రామదాసునికోర్కెలొసగి రక్షించుమంటిని॥ ఎక్కడి॥

కల్యాణిరాగం - ఆదితాళం.

రామరామయనినోట రవ్వంతసేపైన-సమమత్తప్పక మంచి నీతితో బల్కనివాడు-మత్తుడు-మూఢచిత్తుడు॥ రా॥ దేహమశాశ్వతమని తెలియకదుష్బుద్ధిచేత-సాహసమునసాధుజనులసంకటపెట్టెడివాడు-పాతకి - బ్రహ్మఘాతకి॥ రా॥ కండలుపెంచుచునేను గండివాడనుచుచాల చెండితనముగలిగి పరులదండనకోరెడివాడు-నిక్కనా-భువిగొక్కనా॥ రా॥ మన్ననతోపిన్నపెద్దలకన్నులగానకనుభాగ్య-మున్నదనిగర్వమున అన్నముబెట్టనివాడు-హీనుడు-దుస్సంధానుడు॥ రా॥ ధనమునెంతోకలిగియున్న దానధర్మములేనివాడు-హీనుడయ్యాస్వామిలో నెన్నాళ్ళుబ్రతికిన - యేటికిమున్నాటికి॥ రా॥ పరిపాటి తెలియకనుపకులద్రవ్యమపహరించి-కరుణలేకయెపేదసాదల కష్టముపెట్టెడివాడు-తట్టునా - తుదముట్టునా॥ రా॥ దూరభారము దెలియలేకదుర్బుద్ధితలపోసి-మేరదప్పి పరసతులనెల్లనుపొందెడివానికి మోసము-చాలదోషము॥ రా॥ స్నేహముజేసినవానికి ద్రోహముజేసినవాని కూహకమునయమునిదూతలు కుశలమునను మొండుకత్తుల-గోతురు-కొరతవేతురు॥ రా॥ రామదాసుని నేలినట్టి ప్రేమతో శ్రీభద్రశైల-రామసీతారామచంద్రుల కామించి కొలువకున్న - గొబ్బునమోక్షమబ్బునా॥ రా॥ నరాళిరాగము-రూపకతాళము.

అయ్యయ్యోనేజల్లఈజీవునకుసుఖమెయ్యెడలేదుగద-రామయ్యా - జన్మాలుయెన్నెన్నోగలవుగద॥రామయ్యా॥చయ్యనరఘుకుల సార్వభౌమ ఏచందానబ్రోచెదవో రామయ్యా॥ అయ్యా॥ వనజనాభునిమాయ తెలియక నేవెత్తివగల బొందుచు నుంటిగ - కొన్నాళ్ళు-మునుపుజేసిన పుణ్యపాప సంఘములచేమునిగి తేలుచునుంటిగ-కొన్నాళ్ళు - యెనుబది నాల్గులక్ష యోనులందెల్ల వేసరక బుట్టితిగ కొన్నాళ్లు ॥ అనయము నరకములనుభవించి స్వర్గమంతటజొచ్చితిగ - ఓరామ॥అయ్యా॥ ఆలంబనములేక నాకాశమునవలసట నొందితిగ - కొన్నాళ్లు-మేలుదెలియకమంచులోపలజిక్కి మినుకుచునుంటిగద - కొన్నాళ్ళు-ఈలాగుతావచ్చి మేఘమధ్యమునందు నిడుముల బడుచుంటిగ - కొన్నాళ్లు-జాలినొంది-సూర్యకిరణములోజొచ్చి చలనమునొందితిగ ఓరామ॥ అయ్యా॥ వర్షములో జిక్కి-వసుమతిమీద నేవర్తింపుచుంటిగద - కొన్నాళ్ళు-వరుసశేషసస్యగతమయినధాన్యములవదలివర్తించితిగ - కొన్నాళ్ళు-పురుషు డారగించునన్నముతోడనేపొట్టచేరియుంటిగ-కొన్నాళ్ళు-వరనరుని రేతస్సువల్ల

నారీ గర్భ నరకాన బడి యుంటిగ, ఓ రామ ॥ అ ॥ త్రిప్ప స తిత్తిలోపల దిన దినము ప్రవర్తిల్లుచుంటిగద-కొన్నాళ్ళు-అప్పుడు మాతల్లి యుప్పు పులుసు దిన నంగలార్చుచుంటిగ - కొన్నాళ్లు-ఎప్పుడునిందుండి బయలువెళ్ళుదు నని యెదురుచూచుచుంటిగ-కొన్నాళ్ళు - చెప్పరానియట్టి ద్వారములో నుండి జననముగొందితిగ-ఓరామ॥అయ్యా॥ పొరలుచుదుర్గంధపొత్తిలిలో దగిలిపొరలుచునుంటిగద-కొన్నాళ్లు పెరుగుచు బాల్యావస్థల కొన్నిదిన ములుపరుగులాడుచుంటిగా - కొన్నాళ్లు తరుణులతోగూడి మదమత్సర ములను తన్నెఱుగనయితిగద-కొన్నాళ్లు-తరువాత దారాపుత్రాదిమో హముల దగిలివర్తించితిగ-వోరామా॥ అ॥ తల తెల్లనై దంతము లూడి వణుకుచుతడబడుచుంటిగద-కొన్నాళ్లు-తలుపు దగ్గిర చేరి బలిబిక్షుకుల నెల్లతగిలిదిట్టుచునుంటిగ-కొన్నాళ్ళు - పిలిచినరాని పెండ్లాము బిడ్డలచేతని డుములబడుచుంటిగ-కొన్నాళ్ళు-బలిమిదీరికండ్లుపొరలుగప్పి పరుల బతి మాలుచుంటిగద-వోరామా॥ అయ్యా॥ అంతటస్మృతిగొంది యలయుచు యమునిచేనానాబాధబొందితిగ-కొన్నాళ్ళువింతగానీతిపుట్టుచుగిట్టుచు వేదనబడుచుంటిగ - కొన్నాళ్ళు - కంతుజనక భద్రాచలపతివగు నిన్ను గనలేకతిరిగితిగా - కొన్నాళ్ళు - వింతగనే రామదాసుడనైతిని యిక నెట్లుబ్రోచెదవో - వోరామా॥ అయ్యయ్యో॥ వరాళిరాగం-చాపుతాళం.

ఎన్నెన్నిజన్మములెత్తగవలయునోయేలాగుతాళుదును - వోరా మా॥ నన్నింతకన్నడజేయుటనీకు న్యాయము కాదుసుమీ - ఓరామా॥ ఎ॥ మొదటిసిబంధనమునసగమాయువునిదురపాలై పోయెగా-ఓరామా॥ ఎ॥ పదపడితక్కినసగములోపదిరేండ్లుబాలత్వమునబోయెగా - ఓరా మా॥ ఎ॥ వదలకయౌవనమున పరభామలవలలదగులనాయెగా - ఓరా మా॥ ఎ॥ ముదిసినసంసారాంధకూపములోజిక్కిమునిగితేలగ నాయెగా- ఓరా॥ యె॥ తనువస్థిరంబనితారకనామముతలపోయ లేనైతిగా-ఓరామా॥ ఎ॥ దినదినమునుపొట్టకొఱకు దీనులవేడి దీనత్వమొందితిగా-ఓరామా॥ ఎ॥ అనుదినమునుగురుపదేశయోగమునభ్యసించనైతిగా-ఓరామా॥ యె॥ యెనసినిమిషమైన మీపాదములపైని మనసు నిల్పగనైతిగా - ఓ రామా॥ వాసిగనిహములో బడినపాటులెల్లపాసిన పాశముగా - ఓరా మా॥ మీసేవచేసియు మిమ్మేనమ్మినభవపాశములంటవుగా - ఓరామా॥ యె॥ లేశమైనకృపజేసి భద్రశైలదాసకావగరావుగా - ఓరామా॥ ఎ॥ ఆశతోనేరామదాసుడననిమీకుదోసిలి యొగ్గితిగా-ఓరామా ॥ యెన్నె॥

సావేరిరాగము - ఆటతాళము.

కలయే గోపాలం, కమ్తారి, తిలకసుఫాలం, కుండలరుచి, లలితకపోలం జలజసన్నిభకాంతికాంతం, జగన్నాథపురనిశాంతం॥ క॥ అనుపమరూపం-మహితమణికనకకలాపం, విగతగోపవనితానుతాపం, మునిమనోనీరేజతరణి, వనజసన్నిభచారుచరణం॥ కల॥ అవితద్విజాతం కరాంభోజ, నవనీతం, కమలభవ, భవముగీతం, వివిధ కుసుమాలంకారం, విపులబృందావనవిహారం॥ కల॥భాసితభానుం భద్రాద్రినాయకనిదానం, దివ్యానంద భాసురగానం, రాసకేళివిరాజమానం, రామదాసస్తుతినిదానం ॥ కలయే॥

శ్రీ రామదాసుగారికి వరంబు లిచ్చుట.

మణిరంగురాగము - ఆదితాళము.

నందబాలం, భజరే, నందబాలం, బృందావనవాసుదేవ, బృందలోలం॥ నం॥ జలజసంభవాది వినుతచరణారవిందం, లలితమోహన రాధావదన నళినమిళిందం॥నం॥ నిటలతటస్ఫుటకుటిలనీలాలకబృందం, కృష్ణ, ఘటితశోభితగోపికాధరమకరందం॥నం॥ గోదావరీతీరవాసగోపికాకామం, కృష్ణ,ఆదిత్యవంశాబ్ధిసోమం॥ భద్రాద్రిరామం॥నం॥

తోహ॥ అతులితమతివిని యార్తశరణ్యుం డదృశ్యుడై వేగముగా
సుతుడానీవిక సొలయకుమెచ్చితి సుఖపదమిచ్చెదబాగా. ఇది.
అనిజగదీశుడు రాముండిచ్చెను నడిగిన వరములనన్ని
వినువత్సా యీభువిలోనుండుము నికవర్షంబులుకొన్ని ఇది.
ఆవలనినునంగీకరించుటకు నంపెదముసురథమేను
భువనంబులుపొగడగరమ్యాకనాభువనమునకు రయమునను. ఇది.

వరాళిరాగము, ఆదితాళము.

అంతారామమయం, బీజగ, మంతారామమయం ॥ అంతరంగమున నాత్మారాముడ, నంతరూపమున వింతలుసలుపగ॥ అం॥సోమసూర్యులునుసురలుతారలును, ఆమహాంబుధులు నవనీజంబులు॥ అం॥ అండాండంబులు, పిండాండంబులు,బ్రహ్మాండంబులు బ్రహ్మలుమొదలుగ॥ అం॥ సమలువనంబులు నానామృగములు, విదితకర్మములు వేదశాస్త్రములు॥ అం॥ అష్టదిక్కులు నాదిశేషుడును, అష్టవసువులు నరిషడ్వర్గము॥అం॥ ధీరుడుభద్రాచలరామదాసుని, కోరికలొసగెడి తారకనామము॥ అంతా॥

నాదనామక్రియరాగము - ఆదితాళము.

భళివైరాగ్యమెంతో బాగైయున్నదిచం,చలమైన నామనసు నిశ్చలమైయున్నదీ॥ భ॥ అరిషడ్వర్గములు నన్నంటకున్నదీ,శ్రీహరినామస్మరణ జిహ్వకునుసైయున్నదీ॥భ॥ గురుధ్యానమందె మనసుకుదురైయున్నది చిత్తమిరువదియారింటిమిదనిరవైయున్నదీ॥ భళి॥ పరులధనముజూడ పెచ్చుపెరుగకున్నదీ, అల,పరభామలందుమాతృభావమున్నదీ॥ భళి॥ పరమశాంతమెన్నగనుబాగైయున్నదీ, మాకు, పరతత్త్వమందే బుద్ధిపట్టియున్నదీ॥ భళి॥ విరసము వేరులేని విధమైయున్నదీ, ప్రకృతి తెరబాసె మోక్షమునకు నెరవైయున్నదీ॥ భళి॥ గుణిభద్రాద్రీశునందె గురుతైయున్నదీ, యిప్పుడరమరలేక రామదాసుడనదగియున్నదీ॥ భళి॥

మోహనరాగము - చాపుతాళము.

గోవిందసుందర మోహన, దీన, మందార గరుడవాహన-భవ, బంధాదిమత్కర్మదహన, భక్తవత్సల త్రైలోక్యపావన॥ గో॥ సతినుతులపై ప్రేమ రోసితి,

సత, తమునీపైభారమువేసితి, మదిమిముగనుల గోరగను, దయకెప్ప డెవరెదురు జూచితి॥ గో॥ చాలాదినములనుండి వేడితి, కాల, హరణముచేసి విడనాడితి, మేతౌ నీనామముపాడితి, మెరసి, ముందొక్కవిధమున వేడితి॥ గో॥ దీనరక్షకుడనివిందును, ఏ, తీరున మీకృపగందును, మానసమునసమ్మియుందును, నా, మనవి చేకొనవేమం దును॥ గో॥ అధికుడవనినమ్మినందుకు, ఆర్త, యుంచిన శ్రమపెట్టెదెందుకు, మిము వెదకిగోలిచేదెందుకు, మా, కెది పూర్వకృతమనేటందకు॥ గో॥ దాపైవచ్చెను వార్ధిక్యము ఇక, ప్రాపేది బహుసామీప్యము, ఎం, తనివినిపింతునుగోప్యము, మీ, రెపుడు చూపెదరు స్వరూపము॥ గో॥ భద్రగిరియందులేనేమో, ఉనికి, నిజమైన మొఱవిని రావేమో, కరిగాచిన హరినికాదేమో, రామదాసుని మొరవినరాదేమో॥ గోవింద॥

యమునా కల్యాణిరాగం, ఆదితాళం.

రామకృష్ణగోవింద నారాయణా, శ్రీరామకృష్ణగోవింద నారాయణా ॥ రామ కృష్ణాయని ప్రేమతోపిలచిన, మోమైనజూపవేమి నారాయణా॥ రా॥ అండజ వాహన పుండరీకాక్షునీ, దండజేరినానయ్య నారాయణా॥ రా॥ మాధవవిష్ణుమధుసూదనశ్రీధర శేషశయనశ్రీమన్నారాయణా॥ రా॥ వాసుదేవముకుంద వనమాలిచక్రధర, నారసింహాచ్యుత నారాయణా॥ రా॥ పతితుడననినిన్నుఇటులుకొన్నసీతా, పతినన్ను కావవేమి నారాయణా॥ రా॥ రామదాసునిబ్రోవ ప్రేమతోభద్రాచల, ధాముడవైన శ్రీమన్నా రాయణా॥ రామకృష్ణ॥

తోహరా॥ కరుణా కరుణా నతిక్రమమొప్పగ గడిపెరామదాసీలోకా
సురలుమునులు నెఱుగగ రాముడుసుమరథమంపెనుదాసునకుకా॥ ఇది.
రథముజూచియా రామదాసుడతి రమ్యముగా నందరికికా
సదయతజెప్పుచు సన్నుతిజేయుచు సాగెనుశ్రీహరిపురికికా. ఇది.

పున్నాగవరాళి రాగము - రూపకతాళము.

తల్లీపోతాముచాల, దయయుంచండీ, ఇకను, మళ్లీ జన్మాలకు రాము మదిలో నుంచండి॥ తల్లీ॥ బార్లుగట్టి భక్తవరులు భజనలుచేయగను, మూడు, ఏర్లుగలసి నట్టిదారి నేటిగివేగముగ॥ తల్లీ॥ సోహమనియెడికత్తిచేత నేటినీ, అటుమోహపాశ ములనెల్ల మొదటికేదృంచి॥ తల్లీ॥ ఈషణత్రయములనెల్ల నిలలోనేడించి, సం, తోష సాగరమునందె సంచరించుచు॥ త॥ తారక మంత్రౌషధ ధారలగ్రోలీ, ఏపు, మీఱ గాను మోక్షపదవి హెచ్చినేగాంచి॥ త॥ ఆరుకమలములమీద అద్భుతమైన, సహ, స్రార కమలమందుజేరి సంతసింపుచు॥ త ॥ చక్కనిభద్రాద్రి రామస్వామి కృపను, పెంపెక్కిరామదాసుడను పేరుచేతను॥ త॥

శా. గాలిందూలిన వానచేతడిసినకా గాఢాగ్నిచే గ్రాగిన—
వ్యాళంబాత్మ విముక్తిగాంచుకముపై వ్యామోహమున్ దాల్పన
ట్లోలోలాంగముపై నిరూఢమమతా హంకారముల్ లేకయా
త్మాలోకస్థితినుండె బందితుఁడు నిత్యానందమున్ బొందుచున్.

తోహరా॥ సలలితముగ శ్రీరామదాసుడిల సద్గతికేగగవేగ
అలరుల వర్షము గురిసిరి యమరులు అతిహర్షముతో బాగా. ఇది.

సావేరిరాగము - ఆదితాళము.

అయ్యయ్యో నేనేరనైతి-ఆదినారాయణుఁ దెలియనైతిని-వెయ్యాఱు న్నాలవెతలఁజెందితిగాని-చయ్యనసద్గతిసాధింపలేనైతి॥ అయ్యో॥ మోసమేమనితలచియందు-రోషపాశనలఁదగిలినేనుంటి - ఆశా పాశములను నరసిబోఁజిమిందు-వాసిగ వైరాగ్యనాసంగనైతి॥ అ॥ మూఁడుమేలని నమ్మియుంటి, నిగుమూఁడుశత్రులఁగూడియుంటి - మూఁటిరెంటి గూర్చి మూఁటికెక్కువయైన-కూటస్తుఁబొడగనిఁగూడగలేనైతి ॥ అయ్యో॥బంధకములుద్రుంచివేసి-భద్రగిరిరాఘవులతో నెగలసి - సదయుఁడై నెలకొన్న శ్రీరామదాసని-స్థిరముగఁజేపట్టి పోషించుమననైతి॥ అయ్యో॥

తోహా॥ రామదాసుకథ వరద రామదాస్ రచియించెను సూచనగ
ప్రేమతోడఁసింగరిదాసీకథ ప్రకటన పరచెనుబాగ. ఇది.
ఈచరిత్రమును నింపుగవిని పఠియించునవారలకెల్లన్
చేకూరును కైవల్యపదవి సీతారాముల దయవల్లన్. ఇది.
ఇదివినరయ్య శ్రీహరిగోవిందా యనరయ్య జనులు।
సదయుఁడుశ్రీరామదాసుఁడుకథవినిసద్గతిగనరయ్యనరులు. ఇది.
శ్రీకరముగ భద్రాచలమందున చెలఁగుచుశ్రీరాములకృపను
ప్రాకటముగ రామదాసుఘనుఁడరిగెపరమపదమునకును ఇది.

మంగళహారతి.

రామచంద్రాయజనకరాజమనోహరాయ - మామకాభీష్టదాయమహితమంగళం॥ రా॥ కౌసలేయాయమందహాసదాసపోషణాయ - వాసవాదివినుత సద్వరదమంగళం॥ రామ। చారుకుంకుమోపేత చందనానుచర్చితాయ-హారకటకశోభితాయభూరిమంగళం॥ రామ ॥ లలితరత్నకుండలాయ తులసీ వన మాలికాయ - జలజసదృశ దేహాయ చారుమంగళం॥ రా॥ దేవకీపుత్త్రాయ దేవదేవోత్తమాయ - భావజాగురువరాయభవ్యమంగళం॥ రా॥ పుండరీకాక్షాయ పూర్ణచంద్రాయ- అండజవాహనాయ యతుల మంగళం॥ రా॥ విమల రూపాయ వివిధ వేదాంతవేద్యాయ సుముఖచిత్తకామితాయశుభగమంగళం ॥ రామ॥ రామదాసమృదులహృదయ తామరస నివాసాయ-స్వామిభద్ర గిరివరాయ - సర్వమంగళం॥ రామ॥

జో ల పా ట.

జోరవికుల శుభాంగ - జోసన్నుతాంగా, కరుణా రసాపాంగ కరుణాంతరంగా॥ జోజో॥ శ్రీవెలయుఫాలా వారధిపవ్వళింప దేవబృం

దములెల్ల దివిసన్నుతింప-భావమెంచినహరిభక్తి పాలింప-దైవరాయ మాకుతరమెవర్ణింప॥ జోజో॥ గురుతరంబుగధర్మగుణము చేపట్టి-దురి దానవకోటి దురములోఁగొట్టి-శరణాగతత్రాణబిరుదుచేపట్టి - కరుణ తోఁకౌసల్యగర్భమునబుట్టి॥ జోజో॥ కమలసంభవ వినుత ఘనసుగుణ సాంద్రా - అమితదుష్టభుజంగ యహితుండికేంద్రా, విమల వైభ ముల వెలయు దేవేంద్రా - రమణతో వెలసితివి రఘు రా చంద్రా॥ జోజో॥

హెచ్చరికె.

హెచ్చరికెశ్రీరామ హెచ్చరికె జయరామ హెచ్చరికె రఘురా హెచ్చరికెరామా॥ బంగారుగిన్నియల పొంగుదీరిన పాలు, అంగన దెచ్చిరనగ హెచ్చరికె॥ పచ్చకపురపువిడెము హెచ్చుగసీతయుం, ది- చున్నది రామదేవ హెచ్చరికె॥ కరుకుబంగరుపిల్లగలచామరాల్ భ వరుల్వేయుచున్నారు వరద హెచ్చరికె॥ పరిమళద్రవ్యములు పన్నీ న త్తరు, పరమదయగొనుసార్వభౌమ హెచ్చరికె॥ బోటులిరువురు పీ మీటిపాటలుపాడ, నీటుగను వినునట్టి మేటిహెచ్చరికె॥ వాసిగా న సింహదాసపోషకశ్రీని, వాస శ్రీభద్రాద్ర్యధీశ హెచ్చరికె.

సీ. దశరథసుతుడవై తాటకిమర్దించిగాధేయుసవనంబు గాచిపిద రాతినాతిగజేసిరాజశేఖరువిల్లు జగము మెచ్చగవిచ్చి చెలువుగాం సీతనుబెండ్లాడి శివశిష్యుడైనట్టిపరశురామునిప్రజ్ఞ భంగపఱచి। తం యానతిగొని తమ్ముఁడుదోడనా వైదేహితోఁగూడివనముకేగి।రక్క చెవులునుముక్కునుగోయించి ఖరదూషణాది రాక్షసులదృంచి। మా యామృగంబునుమాటలోనవధించి వనితనుగోల్పోయియినజుఁగూడి వనమునవెదుకుచువలనుగానొకచోటగృధ్రరాజుకు పరక్రియ లొనర్చి శబరియిచ్చినపండ్లజవిజూచిభక్షించి కిష్కింధకేతెంచికీశనాథు।వాలి వధియించివనచరరాజ్యంబుసుగ్రీవునకొసంగిసుగుణియైన।వాయునందన చేతవైదేహియున్నట్టిచోటునెఱింగిననాటకోటి।కొలువగానడిచియు జల ధికూలము జేరిసేతుబంధమొనర్చిశీఘ్రముగను। రావణాదికసర్వరాక్షస సంహార మాచరించ సరమమగనినేలి। భూమిజనుగూడిసాకేతపురము చేరి। ధరణిలోపల సింగరిదాసుబ్రోవ । పట్టభద్రుండవైనట్టి పరమ రామచంద్ర కృతిబ్రోవు మాతార చంద్రకముగ.

శ్రీ రామదాసచరిత్రము - సమాప్తము.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA122B156
పుస్తకం పేరు	రామదాసు చరిత్రము
తారీఖు	29/10/24
ముందు అట్ట	n/o
వెనుక అట్ట	n/o
మొత్తం పేజీలు	103
పెద్ద సైజు పేజీలు	n/o
ఖాళీ పేజీలు	n/o
లేని పేజీలు	41,42
తయారు చేసినది	Triveni
పేజీలు విడదీసినది	Triveni
స్కాన్ చేసినది	thasin
పరీక్ష చేసినది	KASIMBI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good